Happy Work Anniversary. 1st Year

షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు


ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers

సంపుటి : 2 సంచిక : 48 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 1 ఫిబ్రవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 1 February 2025 PAGES : 8 PRICE : 5/-

# భారీ మెజారిటీ సాధించాలి



- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై నేతలు సీఎం కీలక సూచనలు
- ఎవరూ ఓవర్ కాన్ఫిడెన్స్‌లో ఉండొద్దని నేతలకు సూచన
- ఎన్డీయే పక్షాలతో సమన్వయ సమావేశాలు పెట్టుకుని పని చేయాలి
- క్లస్టర్, యూనిట్, బూత్, ఇంచార్జ్‌లతో పాటు, జనసేన, బీజేపీ కమిటీల నేతలతో ముందుకెళ్లాలి
- రాత్రికి రాత్రే అన్నీ జరిగిపోతాయని చెప్పడంలేదు: సీఎం చంద్రబాబు
- కూటమి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- త్వరలో ఎమ్మెల్సీ ఎన్నికలు... నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం
- రాజేంద్రప్రసాద్, రాజశేఖర్‌లను భారీ మెజారిటీతో గెలిపించాలని సూచన

## కడపలో 2025 మహానాడు

- వైఎస్ జగన్ ప్రభుత్వ నిర్వాకం వల్లే ఎఫ్ఆర్‌బీఎం లిమిట్ సున్నా అయింది
- మహానాడు కార్యక్రమం అనంతరం కేంద్ర, రాష్ట్ర స్థాయి కమిటీలు ఏర్పాటు
- గత ఎనిమిది నెలల్లో రాష్ట్రానికి రూ. ఆరున్నర లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చినా.. ఆ విషయాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో మంత్రులు, ఎమ్మెల్యేలు విఫలమవుతున్నారు
- తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు ఈ ఏడాది నుంచే

**అమరావతి**

ఎన్డీయే కూటమి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఉభయ గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణా - గుంటూరు జిల్లాల గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖర్, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను కూటమి అభ్యర్థులుగా బలపరిచామన్నారు. ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ వస్తుందని.. 27న ఎన్నికలు, కౌంటింగ్ మార్చి 3న జరుగుతాయని తెలిపారు. ప్రతి గ్యాడ్యుయేట్‌ను కలిసి భారీ మెజారిటీ సాధించాలని... చదువుకున్న వాళ్లంతా కూటమితోనే ఉన్నారని చెప్పారు. త్వరలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనుండడంతో, ఈ ఎన్నికలపై చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. కూటమి బలపరుస్తున్న అభ్యర్థులు రాజశేఖర్, రాజేంద్రప్రసాద్‌లను భారీ మెజారిటీ గెలిపించాలని తెలిపారు. ఏ ఎన్నిక వచ్చినా అధికార పక్షం గెలిచినప్పుడే రాష్ట్రంలో సుస్థిరపాలన ఉంటుందని చంద్రబాబు స్పష్టం చేశారు. కొత్తగా వచ్చిన నేతలు మరింత చిత్తశుద్ధితో పనిచేయాలని ఉద్బోధించారు. ఇచ్చిన హామీలపై కృషి చేయాల్సిన అవసరం ఉందని, అయితే రాత్రికి - మిగతా3లో



# కేంద్రానికి మద్దతు ఉపసంహరించుకోవాలి

- చంద్రబాబుకు వైఎస్ షర్మిల లేఖ
- రాష్ట్రం అప్పుల్ల ఉంది.. కొత్తగా అప్పులు పుట్టడం లేదు
- నరేంద్ర మోదీ రాష్ట్ర విభజన హామీలను వెంటనే నెరవేర్చాలి
- రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే సంపద సృష్టి జరగాలి
- ాటమి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోలేకపోతే రాష్ట్ర ప్రజల ముందు మరోసారి మిమ్మల్ని ద్రోహిగా నిలబెడతామని హెచ్చరిక

**అమరావతి**

కేంద్రంలో పెద్దన్న పాత్ర పోషిస్తున్న చంద్రబాబు ఏపీకి ప్రత్యేక హోదా గురించి ప్రశ్నించాలని ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. హోదా ఇవ్వకపోతే తక్షణమే కేంద్రానికి మద్దతును ఉపసంహరించుకోవాలన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే కేంద్రాన్ని ప్రత్యేక - మిగతా3లో

## అందరికీ దేశాభివృద్ధి ఫలాలు



- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- “బడ్జెట్-2025లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఇస్తున్నాం.
- మా ప్రభుత్వం మూడో టెర్మ్‌లో మూడు రెట్ల వేగంతో అభివృద్ధి దూసుకెళ్తోంది
- దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే మా లక్ష్యం
- అందుకే వేగంగా నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తున్నాం.

# ఏపీలో గవర్నన్స్ ప్రపంచానికే రోల్ మోడల్

- వాట్సప్ గవర్నెన్స్ లాంటి ఆలోచన నారా లోకేష్ మదిలో పుట్టిన వినూత్న ఆలోచన
- ఈ సేవల ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ
- వాట్సప్ గవర్నెన్స్ ని సద్వినియోగం చేసుకోవాలనీ ప్రజలను కోరిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



## ‘పేలవంగా ఉంది’

- ‘రాష్ట్రప్రతి చివరి వరకు చాలా అలసిపోయారు
- ఆమె మాట్లాడలేకపోయారు.
- రాష్ట్రపతి ప్రసంగంపై సోనియా గాంధీ వ్యాఖ్యలు
- మరోవైపు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ మండిపాటు





## వికసిత్ భారత్‌కు ఊతమిచ్చేలా బడ్జెట్

- దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్ ఉంటుంది
- 2014 తరువాత మొదటి సారిగా విదేశాల నుంచి ఎటువంటి ప్రయత్నమూ జరగలేదు
- ఈ దఫా పార్లమెంట్ సెషన్ ఒక విధంగా విశిష్టమైనది.
- ప్రతిపక్షాల తీరుపై కూడా వ్యంగ్యోక్తులు విసిరిన ప్రదాని మోడీ.
- 2047 నాటికి ‘వికసిత్ భారత్’ లక్షాన్ని సాధించడంలో కొత్త విశ్వాసాన్ని, శక్తిని ఈ బడ్జెట్ సెషన్ ఇస్తుందనే దృఢనమ్మకం

# ఉద్యోగాలే.. ఉద్యోగాలు

- యువతకు ప్రభుత్వం బంపర్ బొనాంజా
- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ నోటిఫికేషన్
- మంత్రి నారా లోకేశ్
- డీఎస్సీ అభ్యర్థులకు తియ్యని కబురు చెప్పిన కూటమి ప్రభుత్వం
- మార్చిలో డీఎస్సీ నోటిఫికేషన్
- విద్యా సంవత్సరం ప్రారంభంలోపే నియామకాలు పూర్తి



**అమరావతి**

డీఎస్పీ నోటిఫికేషన్‌పై మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన చేశారు. శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలిపారు. మార్చిలో ప్రక్రియ ప్రారంభించి విద్యాసంవత్సరం ప్రారంభంలోనే టీచర్ల భర్తీ పూర్తి చేస్తామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, నవ్యాంధ్రలోనూ 80 శాతంపైగా టీచర్ల నియామకం చేసింది తెలుగుదేశం ప్రభుత్వమే అని చెప్పుకొచ్చారు. ఉపాధ్యాయ సంఘాలతో నిత్యం సంప్రదింపులు జరుపుతూ ప్రజాస్వామ్య స్వేచ్ఛ కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వం తీసుకునే ప్రతీ నిర్ణయంలోనూ టీచర్ల అభిప్రాయ సేకరణ - మిగతా3లో



# భారీ మెజారిటీ సాధించాలి

-మొదటిపేజీ తరువాయి

రాత్రే అన్నీ జరిగిపోతాయని మనం చెప్పడంలేదని నేతలతో అన్నారు. ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చుకుంటూనే హామీలు అమలు చేస్తామని తెలిపారు.

రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో ఏం జరిగిందో అందరికీ తెలుసని, గాడి తప్పిన వ్యవస్థలను ఇప్పుడు చక్కదిద్దుతున్నామని చెప్పారు. త్వరలోనే 16,347 టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. ఎవరూ ఓవర్ కాన్ఫిడెన్స్‌లో ఉండొద్దని నేతలకు సూచించారు. ఎన్డీయే పక్షాలతో సమన్వయ సమావేశాలు పెట్టుకుని పని చేయాలని వెల్లడించారు. క్లస్టర్, యూనిట్, బూత్, ఇంచార్జ్‌లతో పాటు, జనసేన, బీజేపీ కమిటీల నేతలతో ముందుకెళ్లాలని నిర్దేశించారు. ఈ ఎన్నికలు ఏపక్షంగా జరగాలని... ఏ ఎన్నిక వచ్చినా గెలిచినప్పుడే సుస్థిర పాలన ఉంటుందని.. ప్రజల్లో మరింత ఆదరణ పెరుగుతుందని చెప్పారు. మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు, కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన నేతలు మరింత చిత్తశుద్ధితో పని చేయాలని తెలిపారు.

**బడ్జెట్‌పై రాష్ట్రపతి కీలక ప్రసంగం..**

కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను



ప్రజలకు వివరించాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన 7 నెలల్లో ఇబ్బందులు అధిగమించి సుపరిపాలన వైపు అడుగులు వేస్తున్నామని.. ప్రజలకు ఇబ్బంది లేని పాలన సాగిస్తున్నామని పేర్కొన్నారు. రాత్రికి రాత్రి అన్నీ జరిగిపోతాయని మనం చెప్పడం లేదని... గాడి తప్పిన వ్యవస్థలను సరిదిద్దుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో విశాఖ స్టీల్ ప్లాంట్, రాజధాని అమరావతికి ఆర్థిక సాయం, పోలవరానికి నిధులు, రైల్వే జోన్‌తో పాటు ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. జాబ్ ఫస్ట్ విధానంతో నూతన ఇండస్ట్రియల్ పాలసీలు తీసుకొచ్చామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దాదాపు రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చామని.. ఈ పెట్టుబడుల ద్వారా 4,10,125 ఉద్యోగాలు యువతకు వస్తాయని అన్నారు. త్వరలోనే 16,347 టీచర్ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తున్నామన్నారు.

ఇవన్నీ ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు. మూడు పార్టీల నేతలు సార్వత్రిక ఎన్నికలకు ముందు సమన్వయంతో పని చేసినట్లుగానే ఇప్పుడూ అదేవిధంగా పని చేయాలని సూచనలు చేశారు. జరిగే ప్రతి ఎన్నికల్లో గెలిచేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. కూటమికి యూటీఎఫ్ మినహా మిగతా ఉపాధ్యాయ సంఘాల మద్దతు ఉందని ఈ సందర్భంగా అభ్యర్థులు సీఎంకు తెలిపారు.

# కడపలో 2025 మహానాడు

**అమరావతి :** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు కార్యక్రమం.. ఈ ఏడాది కడపలో నిర్వహించాలని ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ మహానాడు కార్యక్రమం అనంతరం కేంద్ర, రాష్ట్ర స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. శుక్రవారం అమరావతిలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన పొలిట్ బ్యూరో సభ్యుల సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో పలు కీలక అంశాలు చర్చకు వచ్చాయి. ఆ క్రమంలో వైసీపీ హయాంలో స్థానిక సంస్థల్లో తగ్గిన బీసీ కోటా రిజర్వేషన్లు పునరుద్దరించేందుకు చట్టపరమైన అంశాలు పరిశీలించాలని ఈ సమావేశంలో పాల్గొన్న సభ్యులకు సీఎం చంద్రబాబు సూచించారు. అలాగే జిల్లాల పునర్విభజనపై సైతం కీలక చర్చ జరిగింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన జిల్లాల పునర్విభజనకు సంబంధించిన పొరపాట్లను సరిదిద్దాలని పలువురు నేతలు సీఎం చంద్రబాబుకు సూచించారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు.

వైఎస్ జగన్ ప్రభుత్వ నిర్వాకం వల్లే ఎఫ్ఆర్‌బీఎం లిమిట్ సున్నా అయిందని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత ఎనిమిది నెలల్లో రాష్ట్రానికి రూ. ఆరున్నర లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చినా.. ఆ విషయాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో మంత్రులు, ఎమ్మెల్యేలు విఫలమవుతున్నారని సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు.

2014–19 మధ్య రాష్ట్రంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకూడదని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు ఈ ఏడాది నుంచే ప్రారంభించాలని ఆయన ఆకాంక్షించారు. అన్నదాత సుఖీభవ కేంద్రం రూ. 6 వేలు ఇచ్చినా మిగిలిన రూ.14 వేలు రాష్ట్ర ప్రభుత్వమే భరించి 3 విడతల్లో రూ. 20 వేలు చెల్లిద్దామని సీఎం చంద్రబాబు తెలిపారు.

రాష్ట్ర ఆదాయం పెంచే మార్గాలు కోసం అన్వేషిస్తున్నట్లు చెప్పారు. బనకచర్ల ప్రాజెక్టు నిధులు పీపీపీ మోడల్‌లో రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం, కాంట్రాక్టర్లు 50 శాతం పెట్టుకునేలా ప్రణాళికలు సిద్ధం చేద్దామన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకునే 50 శాతం నిధుల్లో సగమైనా కేంద్రాన్ని అడుగుదామని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి మహానాడు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తోంది. ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు జన్మదినమైన మే 28 వ తేదీన ప్రారంభమై రెండు రోజుల పాటు నిర్వహిస్తారు. 2023లో రాజమండ్రి వేదికగా ఈ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. 2025లో మహానాడు కార్యక్రమాన్ని కడపలో నిర్వహించనున్నారు. 2024 మే, జూన్ మాసాల్లో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీతోపాటు లోక్ సభ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా కలిసి పోటీ చేశాయి. దీంతో 164 స్థానాలను కూటమి కైవసం చేసుకొంది. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. ఈ ప్రభుత్వం ఏర్పాటు అయిన అనంతరం జరుగుతోన్న తొలి మహనాడు కడప వేదికగా జరుగుతోంది.

# ఉద్యోగాలే ఉద్యోగాలు..

-మొదటిపేజీ తరువాయి

ఉంటోందన్నారు. ప్రతీ శుక్రవారం కమిషనర్ ఉపాధ్యాయులకు వారి సమస్యలపై అందుబాటులో ఉంటున్నారని.. తాను కలుస్తున్నట్లు తెలిపారు. టీచర్ల బదిలీ పారదర్శకంగా ఉండేందుకు ట్రాన్స్ఫర్ యాక్ట్ తీసుకొస్తున్నామన్నారు. విద్యా వ్యవస్థ అంటే అనాలోచిత నిర్ణయాలు తీసుకునే వ్యవస్థ కాదని నిరూపిస్తున్నామని.. అందులో భాగస్వామ్యులైన వారందరితో చర్చించాకే నిర్ణయం తీసుకుంటూ ప్రజాస్వామ్య విలువలు చాటుతున్నామని మంత్రి వెల్లడించారు.

**వైసీపీ ఆందోళనలు విడ్డూరం**

జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు 3 వేలు కోట్లు పెట్టి దిగిపోయారని విమర్శించారు. "మేము మా విడతగా రూ.800 కోట్లు చెల్లింపులు చేశాం. జగన్ పెట్టిన జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై వైసీపీ నేతలు ఆందోళనలు చేయటం విడ్డూరంగా ఉంది" అని మండిపడ్డారు. జగన్ రైతులకు పెట్టిన ధాన్యం బకాయిలు, పెండింగ్ బిల్లులు, ఉద్యోగుల బకాయిలు అన్నీ తామే తీరుస్తున్నామన్నారు. అలాగే జగన్ పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తీర్చేది కూడా తామే అని స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థలో విద్యార్థులు, ఉపాధ్యాయుల వివరాలను వైసీపీ ప్రభుత్వం గందరగోళం చేసిందని వ్యాఖ్యలు చేశారు. విద్యార్థుల సంఖ్య ఖచ్చితత్వాన్ని తెలుసుకునేందుకు ఆపార్ కార్డ్ విధానం తెస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల డ్రాప్



ఔట్స్ నివారణకు ప్రత్యేక వ్యవస్థ తీసుకొస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

**నాయకల ఎదుగుదలకు కొత్త ప్రతిపాదన**

నాయకులు, పార్టీ శ్రేణులు ఎదుగుదల కోసం ఒకే పదవిలో మూడు సార్లు కంటే ఎక్కువ ఉండకూడదనే ప్రతిపాదన తెచ్చానన్నారు. దీనిపై విస్తృత చర్చ తర్వాత పార్టీ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. గ్రామ స్థాయి నాయకుడు మండల స్థాయికి, మండలి స్థాయి వాళ్లు నియోజకవర్గ స్థాయికి, అక్కడి నుంచి జిల్లా స్థాయికి ఎదిగేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందన్నారు. తెలుగుదేశం సంస్థాగత నిర్మాణం ఎంతో గొప్పదని చెప్పుకొచ్చారు. అధినేత మినహా ఈ విధానం తనతో సహా అందరికీ వర్తింప చేస్తేనే కొత్తతరం రాజకీయాల్లోకి వస్తుందన్నారు. 40 ఏళ్లుగా పార్టీ పటిష్ఠంగా పనిచేస్తోందంటే అందుకు కారణం ఎన్టీఆర్ వేసిన బలమైన పునాదే అని అన్నారు.

**లోకేష్ సీరియస్...**

పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో పోలీసుల అత్యుత్సాహంపై నారా లోకేష్ అసహనం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంలో పోలీసులు ఎందుకు ఎక్కువ ఉన్నారంటూ మంత్రి సీరియస్ అయ్యారు. ఇంతమంది పోలీసులు ఎందుకు వచ్చారనే దానిపై అధికారులను ప్రశ్నించారు. పార్టీ కార్యాలయంలో జరిగే పొలిట్ బ్యూరో సమావేశానికి ఇంతమంది పోలీసులు అవసరమా అని అధికారులను అడిగారు. బందోబస్తు పేరుతో పార్టీ కార్యాలయానికి వచ్చే కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేయొద్దని స్పష్టం చేశారు. పార్టీ కేంద్ర కార్యాలయానికి ప్రతిరోజు కార్యకర్తలు వస్తారు కాబట్టి, వారి వారి సమస్యలు చెప్పుకునేందుకు వచ్చే కార్యకర్తలను పోలీసులు ఇబ్బంది పెట్ట వద్దంటూ హితువు పలికారు. "మా పార్టీకి కార్యకర్తలే బలం... కార్యకర్తలు సమస్యలపై వచ్చినప్పుడు పోలీసులు హడావుడితో వారిని ఇబ్బంది పెట్టొద్దు" అని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

## పంచ గ్రామాలకు శాశ్వత పరిష్కారం

ఎంతో కాలం నుండి అపరిష్కృతంగా ఉన్న సింహాచలం పంచ గ్రామాల సమస్యకు సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.పంచగ్రామాల్లో సింహాచలం భూముల్లో ఉన్న 12,149 ఇళ్లను క్రమబద్దీకరించేందుకు ప్రభుత్వం నిర్ణయం అమోదం తెలిపింది. ఇందుకు ప్రత్యామ్నయంగా దాదాపు రూ.5,300 కోట్ల విలువ చేసే 610 ఎకరాల ప్రభుత్వ భూమిని సింహాచల దేవస్థానానికి ఇచ్చేందుకు ప్రభుత్వం సంసిద్దత వ్యక్తం చేసినట్టు రెవిన్యూ మంత్రి తెలిపారు.ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి సింహచల దేవ స్థానం అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు కూడా ఆమోదం తెలిపారు. ఈ సమస్యకు సంబందించి గతంలో ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.పై పలువురు కోర్టుకు వెళ్లారు. ప్రస్తుతం కోర్టులో ఉన్న ఆ కేసులను కూడా పరిష్కరించేందుకు ప్రభుత్వం త్వరలోనే చర్యలు చేపడుతుందని మంత్రి వివరించారు.2014–19 మధ్య కాలంలో ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడుఅక్రమ నిర్మాణాలను క్రమబద్దీకరించేందుకు జి.ఓ.నెం. 338, 296 లను జారీ చేశామని ఈ జీవోల కింద విశాఖలో 70 వేల మంది క్రమబద్దీకరణ కోసం దరఖాస్తు చేసుకున్నట్టు మంత్రి వివరించారు. జి.ఓల ప్రకారం రెండేళ్ల కాల వ్యవధిలో ఆ భూములపై లబ్దిదారులకు అన్ని హక్కులు దక్కేలా కన్వేయన్సు డీడ్ కూడా ఇవ్వాలని నిర్ణయించారు.గత ప్రభుత్వం ఆ జి.ఓలను పట్టించుకోకుండా లబ్దిదారులకు న్యాయం చేసే విధంగా స్పందించ లేదని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని స్థానిక శాసన సభ్యులు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేయడంతో ఆయన సానుకూలంగా స్పందించారని మంత్రి వివరించారు.జి.ఓ.ను 2017లో జారీ చేసిన నేపథ్యంలో అప్పటి నుండే ఈ భూములను క్రమబద్దీకరించాలని, అప్పటి నుండి రెండేళ్ల కాలవ్యవధి పూర్తి అయిన వాటికి కన్వేయన్సు డీడ్లును కూడా జారీచేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అదే విధంగా రైతులు సాగు చేసుకునే భూములు, కొన్ని కాళీ స్థలాలకు సంబంధించి కోర్టులో పలు కేసులు ఉన్నందున, వాటిని కూడా పరిష్కరించరించేందుకు దశల వారీగా ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు.అర్బన్ ల్యాండ్ సీలింగ్‌లో అదనపు భూములు ఏవైనా ఆక్రమణకు గురైనా, వాటిని పి.ఓ.టి. చట్టం ప్రకారం పదేళ్ల కాల వ్యవధిలో అలియనేట్ చేయాల్సి ఉందని, అయితే అటు వంటి భూములకు కూడా రెండేళ్ల కాలవ్యవధిలోనే కన్వేయన్సు డీడ్లును ఇచ్చేందుకు ఈ సమావేశంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.గాజువాక ఇనాం భూముల క్రమబద్దీకరణకు సంబందించి తమ ప్రభుత్వం 2018లో జి.ఓ.నెం.301 ను జారీచేయగా ఆ జి.ఓ. ప్రకారం దాదాపు 7 వేల మంది దరఖాస్తు చేసుకున్నారని, ఈ ప్రక్రియ కూడా పూర్తి కాకుండా అపరిష్కృతంగా ఉన్నందున, తిరిగి ఆ జి.ఓ.ను కూడా సవరించి నూతన మార్గదర్శకాలతో నూతన జి.ఓ.ను జారీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు.సింహాచలం దేవస్థానం భూమి సుమారు 420 ఎకరాలు ఆక్రమణకు గురై వాటిలో దాదాపు 12,149 ఇళ్లను నిర్మించుకున్నారని పల్లా శ్రీనివాసరావు చెప్పారు. ఆ ఇళ్లను క్రమబద్దీకరించేందుకు గతంలో తమ ప్రభుత్వం జి.ఓ.నెం.229 నూ జారీ చేస్తూ 420 ఎకరాల ప్రభుత్వ భూమిని మరో చోట ఇచ్చేందుకు, క్రమబద్దీకరణ క్రింద వచ్చే ఫీజును కూడా దేవస్థానానికి ఇచ్చేందుకు నిర్ణయించారని చెప్పారు.ఆక్రమణకు గురైన దేవస్థానం భూమి విలువకు తగిన భూమిని ఇవ్వాలని కోరుతూ కొంత మంది కోర్టుకు వెళ్లారని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం మేరకు 420 ఎకరాలకు బదులుగా 610 ఎకరాలు (సమాన రిజిస్ట్రేషన్ విలువతో) సింహాచలం దేవస్థానానికి బదలాయించాలని నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. దీని రిజిస్ట్రేషన్ విలువ దాదాపు రూ.5,300 కోట్ల వరకూ ఉందన్నారు.

## యూనిఫామ్ ఇక ఉండదంటేనే భావోద్వేగంగా ఉంది

**అమరావతి :** యూనిఫామ్ ఇక ఉండదంటేనే భావోద్వేగంగా ఉందని ఏపీ డీజీపీ సీహెచ్ ద్వారకా తిరుమల రావు అన్నారు. శుక్రవారం డీజీపీ ద్వారకా తిరుమలరావుకు పదవీ విరమణ వీడ్కోలు పరేడ్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నా జీవితంలో ఇవి ఉద్విగ్నభరిత క్షణాలు. సర్వీసులో చేరినప్పటి నుంచి అనేక సవాళ్లు చూశా. సంప్రదాయ పోలీసింగ్ నుంచి సాంకేతిక పోలీసింగ్ వైపు మారాం. సైబర్ క్రైమ్, గంజాయి, చిన్నారులపై నేరాల విషయంలో చర్యలు చేపట్టాం. విపత్తుల సమయంలో ఏపీ పోలీసులు సాహసోపేతంగా పనిచేశారు. ప్రభుత్వ సహకారం వల్లే పోలీసు వ్యవస్థను బలోపేతం చేశాను అని వివరించారు. అనంతరం నూతన డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ తిరుమలరావు పోలీసు శాఖలో చెరగని ముద్రవేశారని కొనియాడారు. ప్రజల భద్రత, సేఫ్టీ కోసం అనేక సంస్కరణలు చేపట్టారని గుర్తు చేశారు. మత్తు పదార్థాల నియంత్రణకు ఈగల్ టీమ్ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. నూతన డీజీపీగా నా శక్తిమేర పనిచేస్తా. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా. సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెడతాం. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని హరీశ్‌కుమార్ గుప్తా పేర్కొన్నారు.

## ఏపీలో గవర్నన్స్ ప్రపంచానికే రోల్ మోడల్

**నంద్యాల :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో ఏపీలో సుపరిపరిపాలన విధానం ప్రపంచానికే రోల్ మోడల్ గా మారుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. రాష్ట్రంలో వాట్సప్ గవర్నెన్స్ ప్రారంభించిన




నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు కి , మంత్రి నారా లోకేష్ కి మంత్రి ఫరూక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గతంలో ప్రజల వద్దకే పాలన తెచ్చామని గొప్పలు చెప్పుకున్న వైసిపి నాయకులు చిన్న సమస్యను కూడా పరిష్కరించలేకపోయారన్నరు. ప్రజల సమస్యల కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు తప్ప ప్రజలకు జరిగిన ప్రయోజనం లేదన్నారు. ప్రజల ఎదుర్కొంటున్న కష్టాలపై ఎన్నో అంశాలు టీడీపీ యువ నాయకుడు నారా లోకేష్ గారికి యువగళం పాదయాత్ర ద్వారా తెలిశాయన్నారు. అందుకే అప్పట్లోనే తట్టిన వినూత్న ఆలోచనే ఇలాంటి గవర్నెన్స్ తీసుకురావాలని మంత్రి నారా లోకేష్ బాబు కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలకు శ్రీకారం చుట్టిందన్నారు. దేశంలోనే తొలిసారిగా ఇలాంటి వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చిన ఏపి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు , డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మంత్రి నారా లోకేష్ ఆలోచనతో ఈ విధానం ద్వారా ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయన్నారు. తొలివిడతలో దేవాదాయ, విద్యుత్, ఆర్టీసీ , రెవెన్యూ, అన్నక్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపాల్ శాఖల్లో 161 సేవలు అందించనున్నట్టు చెప్పారు. దీని ద్వారా వేగంగా పౌరసేవలు, పారదర్శకత, జవాబుదారీతనంలో భాగంగా వాట్సాప్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందన్నారు. రెండో విడతలో వాట్సాప్?లో 360 సేవలను అందుబాటులో ఉంచుతారన్నారు. ప్రజలు గతంలోగా ఏదైనా సర్టిఫికెట్ కావాలంటే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పొందవచ్చన్నారు. ప్రతి సర్టిఫికెట్ పైన క్యూఆర్ కోడ్ ఉంటుందని.. వాట్సాప్ గవర్నెన్స్ తో ఎక్కడా నకిలీకి ఆస్కారం ఉండదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సేవల్ని 9552300009 వాట్సాప్ నెంబర్ ద్వారా ప్రజలు అన్ని సేవలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు.

## కేంద్రానికి మద్దతు ఉపసంహరించుకోవాలి..

-మొదటిపేజీ తరువాయి

హోదాపై నిలదీయాలని చంద్రబాబుకు రాసిన సుదీర్ఘ లేఖలో పేర్కొన్నారు. మీ మద్దతుతో అధికారం అనుభవిస్తున్న నరేంద్ర మోదీ రాష్ట్ర విభజన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కూటమి పార్టీ ఎంపీలు తమ గళాన్ని విప్పాలని సూచించారు. 10 ఏళ్లు హోదా ఇస్తామని ప్రధాని హామీని ప్రశ్నించాలన్నారు. కూటమి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోలేకపోతే రాష్ట్ర ప్రజల ముందు మరోసారి మిమ్మల్ని ద్రోహిగా నిలబెడతామని హెచ్చరించారు.

2014లో బీజేపీ ప్రత్యేక హోదా ఇస్తుందని ఎన్డీయేలో భాగస్వామ్యమై కేంద్ర క్యాబినెట్‌లో పదవులు అనుభవించారని, ప్రస్తుత కేంద్ర మంత్రి వర్గంలోనూ ప్రాతినిధ్యం అనుభవిస్తున్న దృష్ట్యా హోదాపై స్పందించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రం అప్పుల్ల ఉందని, కొత్తగా అప్పులు పుట్టడం లేదని, రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే సంపద సృష్టి జరగాలని చెప్పే మీరు హోదాతోనే సంపద సృష్టి జరుగుతుందని తెలుసుకోకపోవడం మీ అవివేకానికి నిదర్శనమని విమర్శించారు.

## ఉపందుకున్న రియల్ భూమ్

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా భూముల రిజిస్ట్రేషన్ చార్జీల్లో సవరణలు శనివారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద భారీ క్యూలు దర్శనమిస్తున్నాయి. మార్కెట్ విలువలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ విలువలను సవరిస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. రిజిస్ట్రేషన్ల చార్జీలు పెరుగుతాయనే కారణంతో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల వద్ద ప్రజలు నిన్న, ఇవాళ భారీగా క్యూ కట్టారు. గురువారం ఒక్కరోజే రిజిస్ట్రేషన్ల ద్వారా రూ.107.78 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. అత్యధికంగా ఎన్టీఆర్ జిల్లాలో రూ.13.82 కోట్లు వచ్చింది. విశాఖపట్నంలో రూ.13.61, గుంటూరులో రూ.13.08 కోట్ల రిజిస్ట్రేషన్ల ఆదాయం వచ్చింది. నిన్న(గురువారం) ఒక్కరోజే ఏపీ వ్యాప్తంగా 14 వేల 250 రిజిస్ట్రేషన్లు అయ్యాయి. ఒక్క గుంటూరు జిల్లాలోనే 1184 రిజిస్ట్రేషన్లు అయ్యాయి. రెండో స్థానంలో ఎన్టీఆర్, మూడో స్థానంలో పల్నాడు జిల్లాలు ఉన్నాయి. ఇవాళ కూడా భారీ రిజిస్ట్రేషన్ల ద్వారా ఆదాయం వస్తుందని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారులు అంచనా వేస్తున్నాయి. ఏపీలో ఫిబ్రవరి 1 నుంచి నూతన రిజిస్ట్రేషన్ ధరలు అమల్లోకి వస్తున్న సంగతి తెలిసిందే. కొద్దిమేర రిజిస్ట్రేషన్ విలువలు పెరగనున్నాయి. ఈ నేపథ్యంలో, పాత ధరలతో రిజిస్ట్రేషన్లు చేయించుకునేందుకు ప్రజలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు భారీగా తరలివస్తున్నారు. రిజిస్ట్రేషన్ చార్జీలు పెరుగుతాయని ప్రభుత్వం సంకేతాలు ఇచ్చినప్పటి నుంచి ఇదే ఒరవడి కనిపిస్తోంది.

**ఉపందుకున్న రియల్ భూమ్**

కాగా..ఏపీలో రిజిస్ట్రేషన్ చార్జీలు రేపటి నుంచి పెరుగనున్నాయి. ఈ మేరకు కూటమి ప్రభుత్వం ప్రకటించింది. పట్టణ, పల్లె ప్రాంతాల్లో పెరిగిన ధరలు అమల్లోకి వస్తాయని సర్కార్ స్పష్టం చేసింది. భూమి ధరలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్లను సవరించాలనే నిర్ణయంలో భాగంగా చాలా చోట్ల 10 నుంచి 20 శాతం మేర, మరికొన్ని ప్రాంతాల్లో 10 నుంచి 25 శాతం మేర పెంచేలా ప్రభుత్వం సవరించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రియల్ భూమ్ కాస్త ఉపందుకుంది. ఇప్పుడు రిజిస్ట్రేషన్ విలువ పెంచుతూ సర్కారు నిర్ణయం తీసుకోందిం. దీంతో రిజిస్ట్రేషన్లు పెరుగుతాయా లేక తగ్గుతాయా అనేది మరికొద్దిరోజుల్లోనే తేలనుంది.

**భారీ ఎత్తున లావాదేవీలు**

రిజిస్ట్రేషన్ చార్జీలు పెరుగబోతున్నాయని నెల రోజులుగా ప్రచారం జరిగింది. అందుకు అనుగుణంగానే రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచింది. కొనుగోలుదారుల లావాదేవీలు భారీ ఎత్తున సాగాయి. రిజిస్ట్రేషన్ ధరలు పెరగక ముందే గత నెల రోజుల్లో ప్రజలు భారీగా రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. వాస్తవానికి నెల రోజుల క్రితమే రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే ఈ విషయంపై కసరత్తు చేయాలని రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ అధికారులను కూటమి ప్రభుత్వం ఆదేశించింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మూడు సార్లు రిజిస్ట్రేషన్ చార్జీలు పెరిగాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



## నూతన డిజిపికి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 31)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన డిజిపిగా శుక్రవారం హరీష్ కుమార్ గుప్తా మంగళగిరిలోని రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ డిజిపిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిజిపి కి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. (తరువాయి 4లో...)

# షణ్ముఖ వెలుగు దినపత్రిక ప్రకాశంజిల్లా మానస పుత్రిక



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 31)

షణ్ముఖ వెలుగు దినపత్రిక ప్రకాశం జిల్లా మానస పుత్రిక అని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం పొదిలి పట్టణంలోని ది పొదిలి కేఫ్ నందు మార్కాపురం నియోజకవర్గ షణ్ముఖ వెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రకాశం జిల్లా పోరాటల పురిటిగడ్డగా అభివర్ణించారు. మూడు జిల్లాల్లోని మూడు ప్రాంతాలను తీసుకుని 56 సంవత్సరాల క్రితం తెల్లదొరలకు ఎదురొడ్డి కాల్చండిరా అని గుండెలు చూపిన టంగుటూరి ప్రకాశం పంతులు పేరు మీదుగా ప్రకాశం జిల్లా ఏర్పాటు అయ్యిందన్నారు. ఈ జిల్లాలో అనేక రకాలైన వనరులు, ఆదాయ వనరులు, ఓడరేవు ప్రాంతాలు, గ్రానైట్ తదితర ఎన్నో వనరులు ఉన్నప్పటికీ జిల్లా ఏర్పాటు నుంచి అభివృద్ధి విషయంలో కొంత వెనుకబాటుకు గురైన మాట వాస్తవమేనన్నారు. అయితే షణ్ముఖ వెలుగు దినపత్రిక ఎప్పటికప్పుడు జిల్లా అభివృద్ధికి అవసరమైన సలహాలు, సూచనలు, వనరులను తెలియజేస్తూ ఓ ప్రత్యేకమైన పాత్రను పోషిస్తుందని కొనియాడారు. మంచి చేసే నాయకులను పది మందికి తెలియజేస్తూ చెడు చేసే వారి భరతం పడుతూ ప్రతిపక్ష పాత్రను సైతం పోషిస్తుందని చెప్పారు. ముఖ్యంగా పశ్చిమ ప్రకాశం అభివృద్ధి చెందాలంటే మార్కాపురం జిల్లా ఏర్పాటే ఏకైక మార్గం అని వెలుగెత్తి చాటిన పత్రిక షణ్ముఖ వెలుగు అని అభివర్ణించారు. అలాంటి పత్రిక దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రధాన సమస్యలైన వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయడం, పొదిలి కి మంచినీటి సౌకర్యం కల్పించడం తదితర ముఖ్యమైన సమస్యలను పరిష్కరించేందుకు తాను కృషి చేస్తానని చెప్పారు. అయితే తనతో పాటు షణ్ముఖ వెలుగు కూడా తన వాణిని రాజధానిలో వినిపించేలా కథనాలు ఇవ్వాలని పేర్కొన్నారు. అంచలంచెలుగా ఎదుగుతున్న షణ్ముఖ వెలుగు అభివృద్ధికి తన సంపూర్ణ సహకారాన్ని అందిస్తానన్నారు. భవిష్యత్‌లో పత్రిక దినదిన ప్రవర్ధమానంగా ఎదిగి ప్రధాన పత్రికల సరసన నిలవాలని వివరించారు. ముందుగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి షణ్ముఖ వెలుగు దినపత్రిక ఎడిటర్ ఓబులశెట్టి రాధాకృష్ణ స్వాగతం పలికి శాలువా కప్పి పూల బొకే అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు), మాజీ శివాలయం కమిటీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, పట్టణ టీడీపీ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎం భాష, లీగల్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ షబ్బీర్, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, తానికొండ వెంకట్రావు, షేక్ కాలేషా, షేక్ మహమ్మద్, ముని శ్రీనివాసులు, సుబ్బయ్య, శ్రీకాంత్, జనసేన నాయకులు నాగార్జున యాదవ్, బుచ్చిబాబు, ది పొదిలి కేఫ్ యజమాని కె విజయ్, స్నేహితులు రసూల్, సాయి, సాంబ, పలువురు మీడియా ప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. (తరువాయి 4లో...)







## విద్యార్థుల భవిష్యత్‌పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

### రాష్ట్ర సాంఘీక, సంక్షేమ శాఖ మంత్రి డోలా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 31)

సంక్షేమ హాస్టళ్ళ అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన బోధన, వారి ఆరోగ్యం పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి చెప్పారు. కలెక్టర్ ఏ తమీమ్ అన్సారి యాతో కలిసి శుక్రవారం ఒంగోలులో అంబేద్కర్ భవన్ సమీపంలోని సాంఘిక సంక్షేమ బాలికల హాస్టలు (ఆనంద నిలయం) ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ హాస్టల్లో జరుగుతున్న మరమ్మతు పనులను వారు పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లో (తరువాయి 4లో...)

## పాసు పుస్తకం పొందాలంటే దక్షిణ ఇవ్వాల్సిందే

### దక్షిణ సమర్పించినా తిప్పుకుంటున్న కామేపల్లి వీఆర్వో

### న్యాయం చేయాలని బాధితుడి విన్నపం

(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, జనవరి 31)

రైతు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు చర్యలు చేపడుతున్నా క్షేత్ర స్థాయి లో రెవెన్యూ అధికారులు సిబ్బంది చేతివాటం చూపిస్తున్నారు. దక్షిణ చెల్లించినా పని చేయకుండా తిప్పుకోవడం తో రైతులు అవస్థలు పడుతున్నారు. ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం జరుగుమల్లి మండలం కామేపల్లిలో చోటు చేసుకున్నాయి. కామేపల్లి కి చెందిన పోతంశెట్టి మాలకొండయ్య తన పట్టా దారు పాసు పుస్తకం పోవడంతో డూప్లికేట్ పాసు పుస్తకంకు సంబంధిత రెవెన్యూ అధికారికి నాలుగు వేలు దక్షిణ పొంది కూడా పని చెయ్యకుండా నెల రోజులుగా తిప్పుకుంటున్నారని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడిగినంత దక్షణ చెల్లించినా పని చెయ్యకుండా నెల రోజులుగా తిప్పుకుంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని రెవెన్యూ ఉన్నత అధికారులు చొరవ తీసుకుని తన సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పట్టాదారు పాసు పుస్తకం ఇప్పించాలని రైతు కోరుతున్నారు.






రమనీయమైనది..
ఎంత ఆస్వాదించినా తనివితిరనిది..
సూర్యుని కిరణాల తాకిడి..
కిలకిలా పక్షుల సందడి..
ఆకాశ మేఘపు అలజడి..
ఈ నదీ ఆరాన నేటి ప్రవాహం..
చల్లగా వీచే ఆ గాలి వస్తుండగా..
వంతెనపై మన నడక సాగగా..
ఆ మధురానుభూతి..
జీవితపు తియ్యని జ్ఞాపకమై..
మిగులుతుంది..
ఆశాజనక జీవితం..
మన సొంతమవుతుంది..!!

(మాగుంట రామతీర్థం జలాశయం అందాలను షణ్ముఖ వెలుగు దినపత్రిక స్టాఫ్ ఫొటోగ్రాఫర్ ఉబ్బా అశోక్ తన కెమెరాలో బంధించిన అపురూప దృశ్యాలు)

4

# ఐదేళ్లలో అస్తవ్యస్తం చేశారు

ఏడు నెలల్లో ఎన్నో చేశాం
374 మంది గిరిజనులకు భూ హక్కు పట్టాలు పంపిణీ
సీఎస్ఆర్ నిధులతో నిర్మించే ఎస్టీ కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన
మేదరమెట్లలో రూ.40 లక్షల నిధులతో నిర్మించిన రోడ్లు ప్రారంభించిన మంత్రి
గుండ్లకమ్మలో 6 లక్షల చేప పిల్లలు వదులుతాం
రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

(షణ్ముఖ వెలుగు, మేదరమెట్ల, జనవరి 31)

గత 20 ఏళ్లుగా ఎటువంటి హక్కులూ లేకుండా జీవిస్తున్న అద్దంకి నియోజకవర్గ పరిధిలోని మేదరమెట్ల గ్రామానికి చెందిన 374 గిరిజన కుటుంబాలకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ భూ హక్కు పట్టాలను శుక్రవారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. అదే విధంగా రూ.40 లక్షలతో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న సీసీ రోడ్లను ఈ సందర్భంగా మంత్రి ప్రారంభించారు. మరో రూ.40 లక్షల నిధులతో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. దీనితో పాటు మేదరమెట్ల ఎస్టీ కాలనీలో సింథైడ్ ఫ్యాక్టరీ వారి సీఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ కు మంత్రి గొట్టిపాటి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీ మేరకు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయడంతో పాటు తాగునీటి సమస్యనూ తీర్చుతున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల కాలంలో ఇటువంటి అభివృద్ధి ఎంతో చేశామని చెప్పిన గొట్టిపాటి..., గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేసి అభివృద్ధిని భ్రష్టు పట్టించారని ఎద్దేవా చేశారు. ఎస్టీ కాలనీలను కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని చెప్పిన మంత్రి... మేదరమెట్ల ఎస్టీ కాలనీలో ఇప్పటికే 180 కొత్త కరెంటు స్థంబాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఎస్టీ కాలనీలోని అన్ని కుటుంబాలకూ విద్యుత్ అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.




### గ్రామాల్లోనూ సీసీ కెమెరాలతో రక్షణ

పట్టణాలకు పోటీగా గ్రామాలనూ అన్ని రంగాల్లో అభవృద్ధి (తరువాయి 4లో...)

# షణ్ముఖ వెలుగు దినపత్రిక ప్రకాశంజిల్లా మానస పుత్రిక









# ఐదేళ్లలో అస్తవ్యస్తం చేశారు



చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మేదరమెట్ల గ్రామంలోనూ త్వరలోనే 30 సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. అదే విధంగా గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లను విరగొట్టిన గత వైసీపీ ప్రభుత్వ నాయకులు.. ఇసుక దోపిడీ చేశారని విమర్శించారు. గుండ్లకమ్మ గేట్లను బాగు చేయించి, అందులో సుమారు 6 లక్షల చేప పిల్లలను వదులుతున్నామన్నారు. గుండ్లకమ్మను నాశనం చేయడంతో చేపల వేట ఆధారంగా జీవించే కొన్ని కుటుంబాలు, గత ఐదేళ్లుగా ఈ ప్రాంతాన్ని విడిచి వలస పోవడం తనను బాధకు గురి చేసిందని మంత్రి భావోద్వేగానికి గురయ్యారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత సంక్షేమ పెన్షన్లను పెంచడంతో పాటు పూర్తి స్థాయి వికలాంగులకు నెలకు రూ.15,000 పెన్షన్ ఇస్తున్నామన్నారు. అద్దంకి టౌన్ లో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అదే విధంగా సుమారు రూ.1.80 లక్షలతో రోడ్లు, సైడ్ డ్రైనేజీ వ్యవస్థను కూడా పూర్తి స్థాయిలో బాగు చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రిని కలిసిన పలువురు గ్రామస్థులు తమ సమస్యలను విన్నవించుకోగా మంత్రి సానుకూలంగా స్పందించారు. మేదరమెట్ల గ్రామస్తులు తనకు రికార్డ్ స్థాయి మెజారిటీ ఇచ్చారని, ఎన్నడూ దానిని మరచిపోలేనని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అదే విధంగా గత ఏడు నెలల కాలంలో జరిగిన అభివృద్ధిని కూడా ప్రజలందరూ గమనించాలని ఆయన కోరారు.



కార్యక్రమంలో రెవిన్యూ, విద్యుత్ శాఖలతో పాటు వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్‌పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ







ఉంటున్న విద్యార్థులు కూడా మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరాలన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమని అన్నారు. అందుకే చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ హాస్టళ్ళలో మరమ్మతులకు ఈ ఏడాది రూ.143 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. ఈ హాస్టలులో రూ.9.30 లక్షలకు పైగా విలువైన మరమ్మతు పనులు చేస్తున్నామని, మరో 30 లక్షలతో హాస్టల్ పైన రెండు గదులను కూడా నిర్మిస్తున్నామని చెప్పారు. విద్యార్థులతో మాట్లాడి వారి ప్రత్యేక అవసరాలను మంత్రి తెలుసుకున్నారు. ఆ మేరకు కూడా వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు అవసరమైన బడ్జెట్ కూడా ఇస్తామని చెప్పారు. విద్యార్థుల ఆసక్తి మేరకు మెనూలో మార్పులు చేసి, వారికి భోజనం పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో పోషకాహార విలువలు తగ్గకుండా చూసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఇక్కడ 21 మంది ఉన్నారని అధికారులు తెలుపగా, అందరూ కూడా మంచిగా చదువుకొని మొదటి ప్రయత్నంలోనే మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని మంత్రి చెప్పారు. ఈ విధమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గతంలో మాదిరిగానే ఈసారి కూడా విద్యార్థులకు నైట్ డ్రెస్సులు, టవల్స్ ఇస్తామని మంత్రి ప్రకటించారు.

**వల్లూరమ్మ గుడికి రూ.1.50 కోట్లు**

ఒంగోలు శివారులోని వల్లూరమ్మ గుడి అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం రూ.1.50 కోట్లను మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చిందని మంత్రి తెలిపారు. ప్రజల ఆకాంక్షల మేరకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డికి ఈ సందర్భంగా మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ఈ హాస్టల్లో చేపట్టిన అభివృద్ధి పనులు సగం పూర్తయ్యాయని, మిగిలినవి త్వరలోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పదో తరగతి విద్యార్థులకు అవసరమైన ఆల్ ఇన్ వన్ గైడులు నాలుగు రోజుల్లోనే పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి, కలెక్టర్ వెంట జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి అర్చన, ఏపిఈడబ్ల్యూఎస్ ఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్ బాబు, ఇతర అధికారులు ఉన్నారు.

## నూతన డిజిపికి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్






## ముగిసిన పశువైద్య ఆరోగ్య శిబిరాలు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 31)**

పొదిలి మండలంలో ఈ నెల 20 తారీఖు నుంచి 31వ తేదీ వరకు మండలం లోని అన్ని పంచాయితీల్లో పశు వైద్య ఆరోగ్య శిబిరములో సుమారు 10,000 గేదెలు, 36,000 జీవాలకి నట్టల నివారణ నులిపురుగుల మందులు అందజేయటం జరిగింది. వివిధ వ్యాధులకి నివారణ టీకాలు, గర్భ నిరోధక చిక్కిచాలు అందించారు. గర్భ నిర్ధారణ పరీక్షలు చేశారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన, మిని గోకులం, పశు గ్రాసము సాగు, పశు భీమల గురించి, పశుపోషకులకి అవగాహన కల్పించటం జరిగింది. శుక్రవారం కుంచేపల్లి పంచాయతీలోని, దాసరపల్లి గ్రామంలో జరిగిన పశువైద్య శిబిరాన్ని, పశుపోశషకులు, ఈ కార్య క్రమంలో పశు వైద్యులు, డాక్టర్ మంచికల మణీ శేఖర్, పశు వైద్య సిబ్బంది, కుంచేపల్లి సర్పంచ్ వరికుంట్ల కాంతమ్మ, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు), టిడిపి నేతలు, చీద నరసింహరావు, పొదిలి మైనార్టీ నాయకులు షేక్ సంధాని, గ్రామ పశు పోషకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గుడ్, బ్యాడ్ టచ్, సైబర్ నేరాల పై విస్తృత అవగాహన




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 31)**

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది శుక్రవారం పలు పాఠశాలు, కళాశాలల్లోని విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, లైంగిక వేధింపులు, డయల్ 100, 112 సేవల గురించి అవగాహన కల్పించారు. ముఖ్యంగా విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మధ్య తేడా తెలుసుకోవడం, స్వీయ రక్షణ, మహిళల పై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో జరిగే మోసల పట్ల, చట్టాల పై ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి కూడా అవగాహన కల్పించారు.

బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. పిల్లలు స్మార్ట్ ఫోన్లలో సోషల్ మీడియా వినియోగిస్తున్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరణ ఇచ్చారు. క్రమశిక్షణతో బాధ్యతగా చదువుకొని మీ యొక్క తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి. విద్యార్థి దశ నుండి మంచి క్రమశిక్షణ కలిగి, చదువుకున్నటువంటి వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ అవగాహన కార్యక్రమంలో తెలియజేశారు.

ఏదైనా అత్యవసర సమయంలో పోలీసు వారి సహాయం పొందాలంటే అటువంటి సమయంలో సమీపంలోని పోలీస్ స్టేషన్ కు లేదా డయల్ 100, 112కు కాల్ చేయడం ద్వారా సత్వర సహాయం అందుతుందని తెలిపారు.

## రాజుపాలెంలో ఉచిత



## పశు ఆరోగ్య శిబిరం

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 31)**

ప్రాంతీయ పశువైద్యశాల ఆధ్వర్యంలో పొదిలి మండలంలోని రాజుపాలెం గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ కె. బేబీరాణి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 97 దూడలకు నట్టాల నివారణ మందు తాపించడం, 30 గేదలకు గర్భకోశ వ్యాధుల నివారణ మందులు పంపిణీ, 100 గేదలకి, 1850 గొర్రలు, మేకలకు నట్టాల నివారణ మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొదిలి పట్టణ టీడీపి నాయకులు ఖుద్దూస్, రాసూల్, శ్రీనివాసులు, ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ పి వేణు, కాకర్ల పశువైద్యాధికారి డాక్టర్ యు కృష్ణమోహన్, గ్రామ నాయకులు ప్రసాద్, అంజయ్య, లక్ష్మీ

# ప్రతి ఇంట్లో ఆత్మీయత, ఆప్యాయత

### ములుమూడి గ్రామంలో 20వ రోజు గడపగడపకు కోటంరెడ్డి





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 31)**

నెల్లూరు రూరల్ పరిధిలోని ములుమూడి గ్రామంలో 20వ రోజు ప్రారంభమైంది గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమం. ములుమూడి గ్రామంలో కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డికి బ్రహ్మరథం పట్టారు ప్రజలు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ముందుకు సాగారు. ప్రతి ఇంటికి వెళ్లి స్థానిక ప్రజలను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిత్యం ప్రజల కోసం, ప్రజల్లోనే ఉంటామని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి స్పష్టం చేశారు.

# రథ సప్తమి వేడుకలను విజయవంతం చేయాలి ఎమ్మెల్యే కందుల





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 31)**

మార్కాపురంలో ఫిబ్రవరి 4న జరిగే రథ సప్తమి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలియజేశారు. సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ అధ్యక్షతన ఆయన కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. మాడ వీధుల్లో స్వామి వాహనాలతో పాటు సాయంత్రం రథం తిరిగే సమయంలో పోలీస్, మున్సిపల్, విద్యుత్‌శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వీరితో పాటు మిగిలిన శాఖలు కూడా సమన్వయం చేసుకోవాలన్నారు.ఆ రోజున ట్రాఫిక్ ఆంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మొక్కలగడ్డ మల్లికార్జున, ఆలయ కమిటీ అధ్యక్షులు యక్కలి కాశి విశ్వనాధు, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, ఎమ్మార్వో చిరంజీవి, ఎలక్ట్రికల్ అధికారులు, పోలీసు సిబ్బంది, వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరబోట్లపాలెంలో పశు ఆరోగ్య వైద్య శిబిరం



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 31)**

మండలంలోని సింగరబొట్లపాలెంలో శుక్రవారం పశు ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పశువులకు చూడి పరీక్షలు, గర్భకోశ వ్యాధికి చికిత్సలు చేశారు, దీనితోపాటు గొర్రెలలో బొబ్బ వ్యాధి రాకుండా ముందు జాగ్రత్తగా టీకాలు వేశారు. పశువైద్యాధికారి పి కోటేశ్వరరావు పాల్గొని గొర్రెలకు, మేకలకు, దూడలకు నిట్ట నివారణ మందులు తాగించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక సహాయకులు తేజస్విని, ఖాదర్ వలి, సురేష్, నవనీత్, ప్రసాదు, ఎస్‌కె మోబీన, గ్రామంలోని పాడి రైతులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో విద్యావ్యవస్థ విధ్వంసం

**ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ధర్నా చేస్తారు**

**వైసీపీ పాలనలో విద్యా రంగాన్ని ఎంత దిగజార్చారో అసర్ నివేదిక చెబుతోంది**

**నారా లోకేష్ బాబు సారథ్యంలో కొత్తరూపు దిద్దుకుంటున్న విద్యాశాఖ**

**పింక్ డైమండ్ అని కూసిన రోజే విజయసాయిరెడ్డిని ఎత్తి బొక్కలో వేయాల్సింది**

**పుంగనూరు నుంచి విశాఖ వరకూ ఎక్కడ చూసినా అక్రమాలు, అరాచకాలే**

**లెక్కకు మించి దోపిడీలు, దుర్మార్గాలు చేసిన ఏ1, ఏ2తో పాటు**

**ఆ నలుగురిని వదిలిపెట్టకూడదని ప్రజలందరూ కోరుకుంటున్నారు**

**సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి**



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 31)**

వైసీపీ పాలనలో విద్యావ్యవస్థ విధ్వంసం అయిందని, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ధర్నా చేస్తారంటూ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. అమరావతిలో మీడియాతో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడారు. ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ అమలు కోసం వేయికళ్లతో ప్రజానీకం ఎదురుచూస్తుందన్నారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను విధ్వంసం చేసిన వైసీపీ ధర్నాల పేరుతో రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. విద్యార్థులకు బకాయిలు పెట్టిపోయి రేపు 5వ తేదీ ఏ ముఖం పెట్టుకుని ధర్నా చేస్తారోనన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.700 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం వివిధ అంశాలకు సంబంధించి బకాయి పెట్టిపోయిన మొత్తంలో రూ.6 వేలు కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థకు సంబంధించి అసర్(యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్) నివేదిక వైసీపీ ప్రభుత్వ ఘోర వైఫల్యానికి అద్దం పడుతోందన్నారు. 8వ తరగతి చదువుతున్న వారిలో కొందరు 3వ తరగతి పుస్తకాలు చదవలేకపోతున్నారని వెలుగుచూడటం బాధాకరమన్నారు. నాడు-నేడు అని సొంత డప్పుకొట్టుకున్న జగన్ రెడ్డి చివరకు స్కూళ్లలో మరుగుదొడ్ల సమస్యను కూడా తీర్చలేకపోయారన్నారు. విద్యావ్యవస్థను సర్వనాశనం చేసినందుకు అసర్ నివేదిక చూసి సిగ్గుతో తలదించుకోవాలి. వైసీపీ పాలనలో చేసిన పాపాలపై ఆ పార్టీ నాయకులు ధర్నాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 16437 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీకి రూపకల్పన చేసిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే నోటిఫికేషన్ కూడా విడుదల కానుందన్నారు. జగన్‌రెడ్డి పాలనలో ఏనాడైనా డీఎస్సీలు చేపట్టారా, టీచర్ పోస్టులు భర్తీ చేశారా అన్నారు. నారా లోకేష్ బాబు విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విద్యావ్యవస్థను తిరిగి గాడిలో పెడుతున్నారన్నారు. వ్యవస్థలను సర్వనాశనం చేసిన వైసీపీ సర్కారు పాపాలపై ధర్నాలు చేయాల్సింది మేమా అన్నారు. నిద్రలేచి పత్రిక తెరిస్తే ఈ రోజుకీ వైసీపీ ల్యాండ్, మైన్ మాఫియాల దందాలే చదువుకోవాల్సి వస్తోందన్నారు. ప్రభుత్వం వచ్చి 8 నెలలైనా ఏ2, ఏ2లతో పాటు అంతా తామై వ్యవహరించిన ఆ నలుగురిలో ఎవరిపైనా చర్యలు లేవని మా వాళ్లు ధర్నా చేయాలంటున్నారు. ఇంకా తెరవెనుక నుంచి వాళ్లే పెత్తనం చేస్తున్నారని వస్తున్న వార్తలు చూసి మా కార్యకర్తలు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. వైసీపీ మాఫియాపై వెంటనే చర్యలు తీసుకోవాలని, వారి పాపాలకు ఫలితం అనుభవించేలా శిక్షలు పడాలని మేం రోడ్డెక్కాలన్నారు. 2019 ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు పెరట్లో పింక్ డైమండ్ ఉందని చెప్పిన రోజే విజయసాయిరెడ్డి కాలర్ పట్టుకుని ఎత్తి బొక్కలో వేసుండాల్సిందన్నారు. అసలు తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామికి పింక్ డైమండ్ అనేదే లేదని జగన్ రెడ్డి సొంత మనిషి ధర్మారెడ్డి ప్రకటించారు. ఇప్పుడేమో ఓ వైపు జగన్ రెడ్డేమో తాము అధికారంలోకి వస్తే అందర్ని జైల్లో వేస్తానంటాడు. మరోవైపు విజయసాయిరెడ్డేమో 2029 ఎన్నికల దాకా చంద్రబాబు నాయుడు బతికుంటే జైల్లో పెడతానంటాడు. ప్రజల చేతిలో తిరస్కరణకు గురై ఇంట్లో కూర్చున్న వీళ్లకు ఇంత ఫ్యాట్ ఎందుకు పెరిగిపోయిందోనన్నారు. ఐదేళ్ల పాటు చేసిన దోపిడీలు, విధ్వంసాలు, అరాచకాలపై పత్రికల్లో కథలుకథలుగా ఆధారాలతో సహా వార్తలు వస్తున్నాయన్నారు. చంద్రబాబు నాయుడు కంటతడి పెట్టేందుకు కారణమైన వాడు ఈ రోజు ఎక్కడున్నాడు. కొన్ని సంఘటనలు చూస్తుంటే పోలీసు వ్యవస్థలో నిర్లిప్తత స్పష్టంగా కనిపిస్తోంది. ఐదేళ్లు చంద్రబాబు నాయుడు నుంచి కార్యకర్త వరకు నరకం అనుభవించారు. ల్యాండ్ రికార్డులు ఇష్టారాజ్యంగా మార్చేయడంతో ప్రతి ఒక్కరూ బాధితులుగా మిగిలారు. పుంగనూరులో పెద్దిరెడ్డి నుంచి విశాఖలో విజయసాయిరెడ్డి వరకు ఎక్కడ చూసినా భూదందాలేనని ఆరోపించారు. ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ అమలులోకి వచ్చి భూమాఫియాపై చర్యలు తీసుకునే రోజు కోసం ఎదురుచూస్తున్నామన్నారు. అధికారంలో ఎవరైనా ఉండొచ్చు..ప్రజల సొత్తును కాపాడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. కానీ వాళ్లే అక్రమాలు చేస్తే ఎలా అన్నారు. మైనింగ్, రెవెన్యూ తదితర కీలకశాఖల్లో బ్యాక్ డోర్ ఎంట్రీ ఇచ్చి దోపీడీకి పాల్పడిన వారు రక్షించబడుతుండటాన్ని ఎవరూ జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. ఏ1, ఏ2 నుంచి ఆ నలుగురితో పాటు వైసీపీ ఐదేళ్ల పాలనలో దోపీడీలు, దుర్మార్గాలు చేసిన ఏ ఒక్కరిని వదిలిపెట్టకూడదని రాష్ట్ర ప్రజలందరూ కోరుకుంటున్నట్లు తెలిపారు.

## బడ్జెట్లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి

### ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 31)**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ బడ్జెట్ లో నైనా విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని, దీని ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ అశోక్, పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ విద్యా పరిరక్షణ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం ఒంగోలోని ఆర్టిసి బస్టాండ్ వద్ద గల సాగర్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అశోక్, రాజశేఖర్‌లో మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం మరింత ప్రమాదకరమైనదని, దీని ద్వారా విద్య మరింత కషాయికరణ చెందుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యా రంగానికి బడ్జెట్లో తగ్గించి, ప్రభుత్వ విద్యా సంస్థలను మూసివేస్తుందన్నారు, యు జి సి స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్లో నూతనంగా ఏర్పడిన కోటను ప్రభుత్వం గత ప్రభుత్వం తీసుకువచ్చిన 84, 83,85 జీవోలను రద్దు చేయకుండా, విద్యా ప్రవేటీకరణను ప్రోత్సహిస్తుందన్నారు. ఐఫియా కౌన్సిల్ పివి సుబ్బారావు మాట్లాడుతూ ప్రాథమిక విద్యను ధ్వంసం చేసే 117 జీవోను రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలన్నింటిలో మాతృభాష మాధ్యమాన్ని అమలు చేయాలని, గర్భంద ఉచిత విద్య హక్కును అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ గౌరవాధ్యక్షులు ఏ అమ్మయ్య, పి ఆంజనేయులు, పి పి రంగారెడ్డి, పీడీఎస్‌యు నాయకులు వినయ్, నాగలక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.




# ఏ మొహం పెట్టుకొని ఫీజు పోరు చేస్తున్నారు

**వైసీపీ పై సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ధ్వజం.**

**ఫీజు పోరు చేసే అర్హత వైసీపీకి లేదని ఎద్దేవా**




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 31)**

ఐదేళ్లు పరిపాలించిన మీరు హాస్టల్ విద్యార్థులకు కేవలం 25 కోట్లు మాత్రమే కేటాయించిరని, మా ప్రభుత్వం వచ్చాక సాంఘిక సంక్షేమ శాఖకే 143 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసిన ఘనత టిడిపి ప్రభుత్వానిదేనాని,ఏ మొఖం పెట్టుకొని ఫీజు పోరుచేస్తున్నారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ భవనం వద్ద ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల ఆనంద నిలయం వసతి గృహాన్ని సందర్శించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో అమ్మ ఒడి కేటాయించిన నిధుల్లో 50 శాతానికి మించి ఏ సంవత్సరం ఖర్చు చేయలేదు, చాలామంది విద్యార్థులు ఫీజులు కట్టలేదని కళాశాల యాజమాన్యాలు హాల్ టికెట్ ఇవ్వక పోతే పరీక్షలకు కూడా విద్యార్థులు హాజరు కాలేదని అన్నారు. అటువంటి విద్యార్థులకు తమ ప్రభుత్వం 100కు 100% ఫీజు రీయింబర్స్మెంట్ ఇచ్చామని క్షేత్రస్థాయిలో పరిశీలించి మాట్లాడితే కరెక్ట్ గా ఉంటుందని, విమర్శలు చేయటానికి మాత్రమే మైకులు ముందుకు వచ్చే మిమ్మల్ని ప్రజలు తిరస్కరించి నా ఇంకా బుద్ధి తెచ్చుకోలేదని ఎద్దేవా చేశారు. జగన్ పాలనలో గాడి తప్పని రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు నాయుడు తన విజన్‌తో చక్కదిద్దుతున్నారు.

# విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం పోరాటాలకు సిద్ధం

### విశాఖ స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు నాయకులు యు రామస్వామి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 31)**

విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని , సిపిఎం పార్టీగా విశాఖ ఉక్కును రక్షించుకోవడానికి దీర్ఘకాలిక పోరాటాలను సిపిఎం చేస్తుందని విశాఖ స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ ,సిఐటియు నాయకులు యు. రామస్వామి అన్నారు. నెల్లూరులో జరుగుతున్న సిపిఎం రాష్ట్ర మహాసభలను చేయాలని కోరుతూ సిఐటియు నాయకులు బి మోహన్, జి .శ్రీనివాసరావు, బి.గురువప్ప తదితరులతో విశాఖపట్నం నుండి బయలుదేరిన ప్రత్యేక జాతా నెల్లూరు బయలుదేరే క్రమంలో జాతాకు ఒంగోలు ఏ వన్ ఫంక్షన్ హాల్ వద్ద సిపిఎం నాయకులు జాతకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ ప్రజల ప్రాణత్యాగాలతో ఏర్పడిన విశాఖ స్టీల్ ప్లాంట్ కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా ప్రైవేటు వ్యక్తులకు కట్టపెట్టాలని చేస్తున్న ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. అధికారంలోకి రాకముందు స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షిస్తామని చెప్పిన రాజకీయ పార్టీలు ఇప్పుడు మాట మార్చి కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలకటం దుర్మార్గమని అన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రజల భాగస్వామ్యంతో ఏర్పడిందని ఈ ప్లాంట్‌ను ప్రైవేటు వ్యక్తుల పరం చేయటానికి చూస్తే తీవ్రంగా ప్రతికటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్కే మాబు, కార్యదర్శివర్గ సభ్యులు కొండారెడ్డి, నగర పార్టీ కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, జి రమేష్, కంకణాల ఆంజనేయులు, కంకణాల రమాదేవి, విద్యార్థి యువజన కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.







# ఆత్మకూరులో పెద్ద ఎత్తున అభివృద్ధికి శ్రీకారం

## ఫిబ్రవరి 9న హాజరకానున్న మంత్రులు

## రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 31)



గత పదేళ్లుగా ఆత్మకూరు నియోజకవర్గంలో నిలిచిపోయిన అభివృద్ధి పనుల ప్రారంభానికి తిరిగి శ్రీకారం చుడుతున్నామని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ఫిబ్రవరి 9న ఆత్మకూరులో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల నేపథ్యంలో శుక్రవారం ఉదయం నెల్లూరు కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో ఇన్‌చార్జ్ కలెక్టర్ కార్తీక్ తో కలిసి వివిధ శాఖల అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో తన హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప గత పదేళ్లుగా ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. ఎక్కడ మొదలుపెట్టామో అక్కడే పనులన్నీ ఆగిపోయాయని, ఆ పనులన్నింటిని తిరిగి ప్రారంభించేందుకు తమ ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 9న నలుగురు మంత్రులతో ఆత్మకూరులో పెద్దఎత్తున అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయించనున్నట్లు చెప్పారు. మంత్రులు పొంగూరు నారాయణ, సత్య కుమార్ యాదవ్, సవిత, బీసీ జనార్దన్ రెడ్డి, ప్రభుత్వ ఉన్నతస్థాయి అధికారులు ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రవ్యాపంగా టిడ్కో గృహాల సముదాయాలలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రామాలయాల నిర్మాణానికి ముఖ్యమంత్రి అనుమతులు ఇచ్చారని, తొలుత ఆత్మకూరు టిడ్కో కాలనీ నుంచి ఆలయాల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నట్లు మంత్రి చెప్పారు. ఆత్మకూరుకు మంజూరైన బీసీ బాలికల గురుకుల పాఠశాలను తాత్కాలికకంగా పాలిటెక్నిక్ కళాశాలలో ప్రారంభించనున్నట్లు మంత్రి చెప్పారు. ఇందుకు అవసరమైన ఫర్నీచర్, ఎలక్ట్రికల్ సామాగ్రి, ఇతర సదుపాయాలను కలెక్టర్ నిధులు, దాతల సహకారంతో సమకూర్చినట్లు చెప్పారు. రూ.9.6 కోట్ల తో ఆత్మకూరు పట్టణానికి తాగునీటి సరఫరా కోసం అమృత్-2 పథకానికి పనులు మొదలుపెట్టనున్నట్లు చెప్పారు. ఆధునీకరించిన ఆత్మకూరు ఆర్ అండ్ బి అతిథి గృహం ప్రారంభిస్తామన్నారు. ఆత్మకూరు ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద నుంచి బైపాస్ రోడ్డు విస్తరణ, బ్యూటిఫికేషన్ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. ఆత్మకూరు మండల కాంప్లెక్స్ వద్ద జడ్పీ నిధులు రూ.1.70కోట్లతో పంచాయతీరాజ్ అతిథి గృహం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామన్నారు. ఆత్మకూరు ప్రభుత్వ హైస్కూల్‌లో గౌరవ పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి సహకారంతో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 107 మంది వికలాంగులకు మోటరైజ్డ్ ట్రై సైకిల్స్ పంపిణీ చేయనున్నట్లు చెప్పారు30లక్షలతో ఆత్మకూరు మున్సిపాలిటీకి లిఫ్ట్ సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. రూ.2 కోట్లతో ఆత్మకూరు రిజర్వాయర్ బ్యూటిఫికేషన్ పనులు, నూడా నిధులు కోటితో రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. ఆత్మకూరు జిల్లా ఆస్పత్రిలో బ్లడ్ బ్యాంక్ ప్రారంభానికి చర్యలు చేపట్టామని, వంద పడకల ఆసుపత్రి స్థాయిని కూడా పెంచేందుకు ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామని మంత్రి ఆనం చెప్పారు. ఫిబ్రవరి 9న ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఆయా శాఖల అధికారులు పూర్తి వివరాలతో సిద్ధం కావాలన్నారు. అందరి సమన్వయంతో అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేసి మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని మంత్రి సూచించారు.

**ఉమ్మడి జిల్లాలో రూ.8,400 కోట్ల అంచనాలతో జల్‌జీవన్ మిషన్ పనులు**

**ఆత్మకూరు ప్రజల దాహార్తి శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా అమృతధార 2 :** ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇచ్చి స్వచ్ఛమైన మంచి నీటిని అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. జల్ జీవన్ మిషన్ పనులపై ఆర్‌డబ్ల్యుఎస్, ఇరిగేషన్, సోమశిల, తెలుగుగంగ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాగునీటి సమస్యల పరిష్కారానికి తమ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ భగీరథ ప్రయత్నం చేస్తున్నారని మంత్రి అన్నారు. గ్రామీణ వ్యవస్థకు మెరుగులుదిద్దుతూ, తాగునీటి సౌకర్యాన్ని విస్తృతపరిచి ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి తాగునీరు ఇవ్వడమే తమ ప్రభుత్వ ప్రధాన సంకల్పంగా మంత్రి చెప్పారు. గత ప్రభుత్వ పాలకులు కేంద్రప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ ద్వారా మంజూరు చేసిన కోట్లాది రూపాయల నిధులను సద్వినియోగం చేసుకోలేదని, తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. 10 నుంచి 15శాతం ఇళ్లకు కూడా కొళాయి కనెక్షన్లు ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వంలో మంజూరైన జల్‌జీవన్ పనులను రద్దుచేసి కొత్త డిపిఆర్‌లు తయారుచేసి ప్రతి ఇంటికి నీరు అందించేలా అధికారులకు ఆదేశాలిచ్చినట్లు మంత్రి చెప్పారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈలు, డిఇలు స్థానిక ఎమ్మెల్యేలతో చర్చించి పనులను ప్రతిపాదించాలని సూచించారు. థర్డ్‌పార్టీ కన్సల్టెన్సీలను కూడా ఏర్పాటుచేశామనిఅధికారుల సమన్వయంతో వీరు పూర్తిస్థాయిలో నివేదిక తయారుచేయనున్నట్లు చెప్పారు. ఈ నివేదికను కేంద్రప్రభుత్వానికి పంపి పనులు మొదలుపెట్టనున్నట్లు చెప్పారు. 2011 సెన్సస్ ప్రకారం జిల్లా జనాభా 20.09లక్షలు కాగా 2058లో 27.52లక్షలుగా అంచనావేసినట్లు మంత్రి చెప్పారు. సోమశిల, కండలేరు జలాశయాల నీటిని వినియోగించుకుని ఉమ్మడి నెల్లూరుజిల్లాలో 2058 సంవత్సరం జనాభా అవసరాలకనుగుణంగా నీటిని అందించేందుకు బృహత్తర ప్రణాళిక రూపొందించనున్నట్లు చెప్పారు.సోమశిల నుంచి 24 మండలాలకు 1.58 టిఎంసిలు, కండలేరు నుంచి 23 మండలాలకు 2.64 టిఎంసిల నీటిని తాగునీటి అవసరాలకు వినియోగించే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ప్రతిపాదనలు పంపనున్నామన్నారు. ప్రజల తాగునీటి అవసరాలను తీర్చడం భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని పేర్కొన్న మంత్రి, జల్ జీవన్ మిషన్ పథకాన్ని సంపూర్ణంగా వినియోగించుని ప్రతి పల్లెకు నీరందిస్తామన్నారు. మరో మూడేళ్లలో శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కరించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని అమలుచేయనున్నట్లు చెప్పారు. అమృతధార-2 పేరుతో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 8400 కోట్లతో ప్రజల దాహార్తి శాశ్వతంగా తీర్చడానికి బృహత్తర ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఆత్మకూరు పట్టణాన్ని అందమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని రాబోయే కాలంలో మరింత ఎక్కువగా ఆత్మకూరులో అభివృద్ధి కార్యక్రమాలు చేపడ్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సోమశిల ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కేశవ్, ఆర్‌డబ్ల్యుఎస్, సోమశిల, తెలుగుగంగ, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బి, నెల్లూరుమున్సిపల్ పబ్లిక్‌హెల్త్. పంచాయతీరాజ్ ఎస్‌ఇలు వెంకటరమణ, వెంకటరమణారెడ్డిరాధాకృష్ణారెడ్డి, దేశ్‌నాయక్, గంగాధర్, మోహన్, అశోక్ కుమార్, జడ్పీ సీఈవో విద్యారమ, డి సి హెచ్ ఎస్రమేష్ నాథ్, ఆత్మకూరు ఆస్పత్రి సూపరెంటెండెంట్ శేషరత్నం, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితులకు సహాయం చేసే చట్టంపై అవగాహన





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 31)

36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం కందుకూరు ఏరియా హాస్పిటల్‌లో కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టివిఎన్ లక్ష్మీ ఆధ్వర్యంలో ప్రమాద బాధితులకు సహాయం చేసే చట్టంపై గుడ్ సమరిటన్ లా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రమాద బాధితులకు సహాయం చేసే చట్టంపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ చట్టం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి ప్రమాదం జరిగిన వెంటనే ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో బాదితులకు మీ వంతు సహాయం అందించేలా వారిని హాస్పిటల్ కు చేర్చే విధంగా ఒక్క ప్రాణానైనా కాపాడే విధంగా బాధ్యత తీసుకోవాలని ఆర్ టి ఓ టీవీఎన్ లక్ష్మి వైద్యశాల సిబ్బందితో ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలచే ప్రతిజ్ఞ చేపించినారు.

అనంతరం రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా కోటారెడ్డి హాస్పిటల్, అజ్మల్ హుస్సేన్ నర్సింగ్ హోమ్ నందు కూడా ఈ యొక్క కార్యక్రమం నిర్వహించి వాల్ పోస్టర్లను విడుదల చేసి హాస్పిటల్లో అంటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ చెన్నూరి రాంబాబు మాట్లాడుతూ ప్రమాదం జరిగిన గంటలోపు (గోల్డెన్ అవర్)క్షతగాత్రులకు సహాయం చేసిన వ్యక్తినీ 'గుడ్ సమరిటన్' గా గుర్తించి ప్రభుత్వం వారు నగదు రూ.5000/- ప్రోత్సాహకం ఇస్తుందన్నారు. ప్రాణం ఎంతో విలువైనదని ప్రమాదం జరిగిన గంట లోపల బాధలకు వైద్య చికిత్స అందిస్తే ప్రాణాలు నిలబడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరి ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ ఎం.శకుంతల, నెల్లూరు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎస్ మల్లికార్జున్ రెడ్డి , రవాణా శాఖ, వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన వ్యక్తి రసూల్ బేగ్

(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 31)

ఏ గురువు పేరు పలికితే ఆ గురువు పనిచేసిన పాఠశాల కళ్ళముందు కనిపిస్తుందో, ఏ పాఠశాల పేరు పలికితే ఆ పాఠశాల గురువు మాత్రమే గుర్తుకొస్తారో వారే ఉత్తమ ఉపాధ్యాయులని, ఆ వరుసలో మొట్టమొదట కనిపించే అత్యుత్తమ గురువు మన మొఘల్ రసూల్ బేగ్ అని ఎంఈవోలు 1,2 మాల్యాద్రి, శ్రీనివాసులు వ్యాఖ్యానించారు. శుక్రవారం ఆయన పదవీ విరమణ సందర్భంగా స్థానిక పార్కు వీధి పాఠశాలలో ఉద్యోగ విరమణ అభినందన సన్మాన సభను భారీ ఏర్పాట్లతో ఘనంగా నిర్వహించారు. గత 37 సంవత్సరాలుగా ఓనమాలను ఊయలూపుతూ, జ్ఞాన శిఖరాలను పేర్చి కూర్చి, ఓర్పుకు, ఉపమానమై తీర్పుకు ఉపమేయమై అందరి హృదయాలలో అచ్చు వేయబడిన ఆది గురువుగా ఆయన నిలిచివుంటారని వక్తలు కొనియాడారు. సొంత నిధులతో వినూత్న బోధానోపకరణాలను రూపొందించి విద్యా విలువలకు అలంకారాలద్దిన త్యాగనిరతి ఆయన సొంతమని, నీతి, నిజాయితీ, నిరాడంబరత, ఓర్పు నేర్పుల నిలువెత్తు రూపమే ప్రధానోపాధ్యాయులు రసూల్ బేగ్ గారని, గురువుగా వారి ఘనతను ప్రశంసించేందుకు పదాలు సరిపోవని అన్నారు. ఆయన పనిచేసిన పాఠశాలకు ప్రత్యేక గుర్తింపును తీసుకురావడంలో ఆయన కృషి ప్రశంసనీయమంటూ అభినందనలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మొఘల్ రసూల్ బేగ్ మాట్లాడుతూ ఉద్యోగ ప్రయాణంలో అనుక్షణం వెన్నంటి, తన ఉనికికి ఊతగా నిలిచిన అర్ధాంగి సేవలను, సమయస్ఫూర్తిని వివరిస్తూ,తన విజయం వెనుక రహస్యాన్ని వెల్లడించారు. ఈ రోజుతో బడికి దూరమవాలన్న బాధను వ్యక్తం చేస్తూ ఒకింత ఉద్వేగానికి లోనయ్యారు. అనంతరం బంధువులు, ఎంఈవోలు, మాజీ ఎంఈవోలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు, పలువురు ఉన్నతాధికారులు, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి బహుమతులను అందించారు.





# ఉద్యోగులకు రావలసిన పెండింగ్ బకాయిల పై సమావేశం

## 4, 5వ తేదీలలో విజయవాడలో నిర్వహణ

## ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, ఏపీజేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 31)

ఉద్యోగులకు రావలసిన పెండింగ్ బకాయిల గురించి చర్చించేందుకు ఫిబ్రవరి 4వ తేదీ ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, 5వ తేదీ ఏపిజేఏసి రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు విజయవాడలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఒంగోలు వచ్చిన ఆయన ఏపిఆర్ఎస్ఏ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వం రివర్స్ పీఆర్‌సితో ఉద్యోగులను ఎంతో ఇబ్బందికి గురిచేసిందన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క రూపాయి ఐఆర్ తీసుకోలేదని తెలిపారు. ఈ ప్రభుత్వం ఉద్యోగ సంఘాల నాయకులను చర్చకు కూడా పిలువలేదన్నారు. పి ఆర్ సి కమిషన్ కూడా ఏర్పాటు చేయలేదన్నారు. రెవెన్యూ ఉద్యోగులపై పని భారం పెరిగిందన్నారు. తగినంత సిబ్బంది లేకపోవడం, బడ్జెట్ ఇవ్వకపోవడం, మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో రెవెన్యూ ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారన్నారు. వీటన్నింటి గురించి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. మీడియా సమావేశంలో ఏపి ఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రావు, ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట రాజేష్, కార్యదర్శి ఆర్ వాసుదేవరావు, కోశాధికారి ఊతకోలు శ్రీనివాసరావు, అసోసియేట్ ప్రెసిడెంట్ కిరణ్, రాము, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందిన పత్రిక షణ్ముఖ వెలుగు దినపత్రిక

## కదిరి పార్థసారథి




(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 31)

షణ్ముఖ వెలుగు దినపత్రిక ప్రజల పక్షంగా నిలవాలని, దినదినాభివృద్ధి చెందాలని, పార్టీలకు అతీతంగా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ ప్రజల సమస్యలను అధికారులకు తెలియజేస్తూ ముందుకు సాగాలని కదిరి విద్యాసంస్థల కరస్పాండెంట్ కదిరి పార్థసారథి అన్నారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో షణ్ముఖ వెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు అగ్రికల్చర్ కళాశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

# నీటి వనరులను సమర్ధంగా వినియోగించుకోవాలి

## రాష్ట్ర సాంఘిక, సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి






(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, జనవరి 31)

జిల్లాలో ఉన్న నీటి వనరులను సమర్ధంగా వినియోగించుకోవటం పై దృష్టి సారించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చెప్పారు. ఈ విషయంపై సంబంధిత అధికారులతో శుక్రవారం నాయుడుపాలెంలోని తన నివాసంలో మంత్రి చర్చించారు. సంగమేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనుల పురోగతి , ఆ ప్రాజెక్టును పూర్తి చేయటానికి అవసరమైన బడ్జెట్ పై అధికారులతో మాట్లాడారు. ముసి, పాలేరు నదిలో నీళ్లు వృధాగా సముద్రంపాలు కాకుండా అవసరమైన చోట చెక్ డ్యాములు నిర్మించే విషయాన్ని కూడా పరిశీలించాలని అధికారులకు ఆయన చెప్పారు. అదేవిధంగా ఒంగోలు బ్రాంచ్ కెనాల్ 14వ మైలు వద్ద ఎస్కేప్ షట్టర్ మరమ్మతు పనుల పైనా మంత్రి ఆరాతీశారు. తక్షణమే చేపట్టాల్సిన పనులు, దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ అంచనాలపై అధికారులతో మంత్రి చర్చించారు. ఇరిగేషన్ ఎస్.ఈ. వరలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మార్కాపురంలో వైసీపీ నుండి టీడీపీలోకి ఇద్దరు మున్సిపల్ కౌన్సిలర్లు జంప్

## పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే కందుల





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 31)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సమక్షంలో 15 వ వార్డ్ కౌన్సిలర్ విభూది సుంకన్న, 22వ వార్డ్ కౌన్సిలర్ పొట్టే రామలక్ష్మమ్మ ఇద్దరు మార్కాపురం వైసీపీ కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన, మార్కాపురం నియోజకవర్గంలో కందుల నారాయణరెడ్డి పరిపాలన దక్షత నచ్చి తెలుగుదేశంపార్టీలో చేరామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ మల్లికార్జున, టిడిపి సీనియర్ నాయకులు మాలపాటి వెంకట్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు షేక్ మౌలాలి, కౌన్సిలర్ నాలికొండయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వచ్చే బడ్జెట్లో వెలిగొండ ప్రాజెక్టుకు
# రూ.2000 కోట్లు కేటాయించాలి

## నిర్వాసితులను ఆదుకోవాలి
## అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 31)

నిరంతరం కరువు కాటకాలతో సతమతమవుతున్న పశ్చిమ ప్రకాశానికి జీవనాధారమైన వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి వచ్చే బడ్జెట్లో రూ.2,000 కోట్ల లను కేటాయించాలని, అలాగే ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన ముంపు గ్రామాల బాధితులకు ఆర్ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని అఖిల పక్ష కమిటీ రౌండ్ టేబుల్ సమావేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనుల కోసం వచ్చే శాసనసభ బడ్జెట్లో రూ 2,000 కోట్లు కేటాయించాలని కోరుతూ సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, ఎంపీజే , ఏఐటీయూసీ, సీఐటీయూ, తదితర పార్టీలు,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పూల సుబ్బయ్య శాంతిభవన్లో కమిటీ కో ఆర్డినేటర్ డి కే ఎం రఫీ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి అందే నాసరయ్య మాట్లాడుతూ ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అన్ని రంగాలలో పూర్తిగా వెనుకబడిన పశ్చిమ ప్రకాశం గత ఏడు దశాబ్దాలుగా పాలకుల నిర్లక్ష్యానికి నిరాధరణకు గురవుతూనే ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాధారం తప్ప మరో నీటి ప్రత్యామ్యం లేని పశ్చిమ ప్రకాశానికి కృష్ణా జలాలే శరణ్యమని సిపిఐ పెద్ద ఎత్తున పోరాటాలు చేసిన ఫలితంగానే నాడు పాలకవర్గం వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం శంకుస్థాపన జరిగి 28 సంవత్సరాలు దాటినప్పటికీ నేటికీ పూర్తి కాకపోవడం దారుణమని ఆయన అన్నారు. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు మాత్రమే వెలిగొండ ప్రాజెక్టును ఉపయోగించుకోవడం మినహా చిత్తశుద్ధి లేదని ఆయన టిడిపి,వైసిపి పార్టీల వైఖరిని తీవ్రంగా మర్శించారు.ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే 4 లక్షల 32 వేల ఎకరాలకు సాగునీరు, 16 లక్షల మంది ప్రజలకు డ్రింకింగ్ వాటర్ అందుబాటులోకి వస్తుందని నియోజక వర్గ సిపిఐ కార్యదర్శి అన్నారు. సిపిఎం కార్యదర్శి డి. సోమయ్య మాట్లాడుతూ నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన ముంపు గ్రామాల బాధితులకు నేటికీ ఆర్ ఆర్ ప్యాకేజీ ఇవ్వకపోవడం మొదటి సొరంగం నిర్మాణ పనులు పూర్తయ్యాయని దీంతో పాటుగా రెండో సొరంగం నిర్మాణంలో వేసిన ఐదు రంధ్రాలను పూడ్చివేసి మొదటి సొరంగం ద్వారా నీరు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముంపు గ్రామాలలో 2019 అక్టోబర్ కు 18 సంవత్సరాలు నిండిన వారిని మాత్రమే అర్ అర్ ప్యాకేజీకి అర్హులుగా ప్రభుత్వం నిర్ణయించిందని, అయితే నేటికీ ప్యాకేజీ అందలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కావున అర్హుల జాబితా 2019 అక్టోబర్ కు కాకుండా 2025 జనవరి నాటికి 18 సంవత్సరాలు వయసు దాటిన వారిని గుర్తించి వారందరికీ ఆర్ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని సిపిఎం కార్యదర్శి డి. సోమయ్య డిమాండ్ చేశారు.నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సయ్యద్ జావిద్ అన్వర్ మాట్లాడుతూ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం వామపక్ష పార్టీలు చేపట్టే ఆందోళన కార్యక్రమాలకు తమ పార్టీ సంపూర్ణ మద్దతును అందజేయడమే కాకుండా, ఉద్యమాలలో పాల్గొంటామని ఆయన అన్నారు. ఎంపీజే రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణం కోసం పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు కొనసాగించాలని ఆయన అన్నారు. పాలకుల చిత్తశుద్ధి లోపం వల్లనే వెలిగొండ ప్రాజెక్టు మూడు దశాబ్దాలుగా నిర్మాణంలో నలిగిపోతూనే ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి ఎస్కె ఖాశీం, సిపిఐ కార్యదర్శి చిత్తారీ పెద్దన్న, ఏపి రైతు సంఘం నాయకులు కొండయ్య, కోటేశ్వర రావు, కాశయ్య, సిపిఎం నాయకుడు, తిరుపతిరెడ్డి, జి రాజశేఖర్‌రెడ్డి, నాగరాజు, నన్నేసా, తదితరులు పాల్గొన్నారు.


## సిఐకి సత్కారం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 31)

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న పొదిలి సీఐ టి వెంకటేశ్వర్లును టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, స్వీట్ బాక్స్ అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్ వెంట మాజీ వార్డు సభ్యులు రోళ్ళ శ్రీను ఉన్నారు.

## తహశీల్దార్‌కు సత్కారం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 31)

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా పొదిలి మండల తహశీల్దార్ ఎంవి కృష్ణారెడ్డి ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయనను తన కార్యాలయంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ ఆధ్వర్యంలో టీడీపీ నేతలు పలువురు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహశీల్దార్‌ను శాలువాతో సత్కరించి స్వీట్ బాక్సు అందజేశారు. అనిల్ వెంట రాష్ట్ర తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, మాజీ సర్పంచ్ గోరంట్ల రమణయ్య, కట్ట బ్రహ్మారెడ్డి, మాజీ వార్డు సభ్యులు రోళ్ల శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

### పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి







(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 31)

మార్కాపురంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు శుక్రవారం ఆత్మార్పణ దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుండడంతో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఉదయం 5 గంటల నుంచి సుప్రభాత సేవతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మహిళలు లక్ష లలితా సహస్ర నామ స్తోత్ర పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులను గొప్ప ప్రతిభావంతులుగా తీర్చిదిద్దిన వ్యక్తి

### ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు పబ్బిశెట్టి

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 31)

మండల కేంద్రమైన ఉలవపాడు జీవీఎస్ఎమ్ ప్రభుత్వ హైస్కూల్ నందు శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు కె. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో హై స్కూల్ ఇంగ్లీష్ టీచర్ పబ్బిశెట్టి వెంకట సుధాకర్ రావు పదవీ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కందుకూరు డివిజన్ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ జానకిరామ్ , డి సి ఈ బి సెక్రెటరీ మర్రి శ్రీనివాసులు, ఎంఈఓ-2 రమణయ్య ముఖ్య అతిథులుగా విచ్చేయడం జరిగింది. ఎంఈఓ రమణయ్య మాట్లాడుతూ సుధాకర్ ఇన్ని డిగ్రీలు సంపాదించడం మామూలు విషయం కాదన్నారు. తన 30 ఏళ్ల సర్వీసులో ఎంతోమంది విద్యార్థులను గొప్ప ప్రతిభావంతులుగా తీర్చిదిద్దిన వ్యక్తి ఎన్నో గొప్ప కార్యక్రమాలు నిర్వహించి తన మానవత్వాన్ని చాటుకున్న వ్యక్తి మన సుధాకర్ . అందుకే అందరిలో ఒక్కడు కాదు కొందరిలో ఒకడు అని వ్యాఖ్యానించారు. ఆ తదుపరి ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు అయిన సుధాకర్ రావు దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులచే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలచే అలరించడం జరిగింది. వివిధ ప్రదేశాల నుండి వచ్చిన ప్రధానోపాధ్యాయులు, స్నేహితులు ఉపన్యశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ , రిటైర్డ్ హెడ్మాస్టర్ శ్రీనివాసరావు, చాకి చర్ల జడ్పీ స్కూల్ హెడ్మాస్టర్ జనార్ధన్, పెదపట్టపాలెం హెచ్ఎం సలీం బాషా, భీమవరం స్కూల్ హెచ్ఎం బండి సుబ్బారావు, కరేడు స్కూల్ శ్రీనివాసరావు, రామాయపట్నం స్కూల్ హెచ్ఎం జీవన్ కుమార్ పాల్గొన్నారు.







## వాడి వేడిగా కౌన్సిల్ సమావేశం

### కౌన్సిల్ సమావేశంలో నిరసన తెలిపిన టీడీపీ కౌన్సిలర్లు
### అధికారులపై ధ్వజమెత్తిన వైసిపి కౌన్సిలర్లు
### కమిషనర్ తీరు పై వైసీపీ కౌన్సిలర్ల అసంతృప్తి





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఆర్‌సి ఇంచార్జ్, జనవరి 31)

స్థానిక మార్కాపురం పట్టణంలోని పొట్టి శ్రీరామ కౌన్సిల్ కార్యాలయంలో నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శుక్రవారం వాడివేడిగా సాగింది. చైర్ పర్సన్ బాలమురళీకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులపై ధ్వజమెత్తారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఇస్మాయిల్ మాట్లాడుతూ తమ వార్డులో తమకు తెలియకుండా శానిటైజర్ , సాగర్ నీటి తిప్పే వర్కర్స్ ని నాకు తెలియకుండా మార్చటం ఎంతవరకు సబబు అన్ని కమీషనర్‌పై మండి పడ్డారు. అలాగే వార్డులో చిన్న చిన్న సమస్యలు డ్రైనేజీ, వీధిలైట్లు వెలగట్లేదు వాటిపై తగు చర్యలు తీసుకోవాలని ఉన్నారు. పట్టణంలో పళ్ళు అభివృద్ధి పనులు నత్తనడకన తాగుతున్నాయని అన్నారు. మున్సిపల్ కమిషనర్ నారాయణరావు ఏకపక్ష నిర్ణయాలతో ఇసుకు చెందుతున్నారు అన్ని వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం టిడిపి కౌన్సిలర్ నాలికొండయ్య యాదవ్ మాట్లాడుతూ సర్వసభ్య సమావేశంలో అజెండాలోని 55వ అంశం పై చైర్మన్ తీర్మాన సంతకం చేయను అనడంపై ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కౌన్సిల్ సమావేశం ముగియకుండానే చైర్మన్ అభ్యంతరంగా వెళ్లిపోవడం ఎంతవరకు సమంజసం అని టిడిపి కౌన్సిలర్లు మండిపడ్డారు. గత ఐదేళ్లు పట్టణంలో అస్సలు పనులు చేశారో లేదో కూడా అర్థం కావడం లేదని కౌన్సిలర్లు కసెట్టి నాగేష్ అసహనం వ్యక్తం చేశారు. అజెండా కాపీపై చైర్మన్ బాలమురళీకృష్ణ సంతకం పెట్టకుండానే బయటికి వెళ్లిపోయారని టిడిపి కౌన్సిలర్లు కౌన్సిల్ సమావేశంలో నిరసన తెలియజేశారు.

## మహిళలకు మోదీ సర్కార్ బంపర్ ఆఫర్

### గర్భిణీలకు రూ.5000 నేరుగా బ్యాంక్ ఖాతాలో
### గర్భిణీ స్త్రీల కోసం ప్రధానమంత్రి మాతృ వందనా యోజన
### మహిళలకు గొప్ప వరం
### బిజెపి జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 31)

గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రధాన్ మంత్రి మాతృ వందనా యోజన పథకం ఎంతో ప్రయోజనకరంగా ఉందని, కానీ ఈ పథకం పట్ల చాలామంది మహిళలకు అవగాహన లేదని బీజేపీ జిల్లా కార్యదర్శి చిలక ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గర్భిణీ స్త్రీలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, తల్లి, శిశువుల ఆరోగ్య సంరక్షణను మెరుగుపరిచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించింది. అర్హులైన ప్రతి గర్భిణీ మహిళ ఈ పథకానికి దరఖాస్తు చేసుకుని ప్రయోజనం పొందాలి" అని సూచించారు,మొదటి బిడ్డకు ఈ పథకం వర్తిస్తుందనీ ఒకవేళ రెండవ బిడ్డ ఆడపిల్ల అయితే మాత్రమే లబ్ధి పొందవచ్చు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు ఇతర మాతృ సంక్షేమ పథకాలు పొందుతున్నవారు అర్హులు కాదు,దరఖాస్తు విధానం గర్భిణీ స్త్రీలు అంగన్‌వాడీ కేంద్రం లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రవీణ్ సూచించారు. ఏఎన్ఎం,ఆశ వర్కర్స్, వద్ద అప్లికేషన్ ఫారం తీసుకుని, అవసరమైన ఆధార్, రేషన్ కార్డు,బ్యాంక్ ఖాతా, గర్భధారణ నమోదు ధృవీకరణ వంటి డాక్యుమెంట్లను సమర్పించాలని తెలిపారు. అలాగే, పీఎంఎంవీవై అధికారిక వెబ్‌సైట్ పీఎంఎంవీవై.డబ్ల్యూసీడీ.జీవోవి.ఇన్ లేదా యాప్ ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తు కూడా చేయవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్య పరిరక్షణ మెరుగుపడుతుందని, నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ప్రవీణ్ కుమార్ తెలిపారు. అర్హులైన గర్భిణీ స్త్రీలు తప్పకుండా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# తెలుగువారు గర్వించదగ్గ నటుడు బాలకృష్ణ

## - బాలకృష్ణకి పద్మభూషణ్ బిరుదు రావటం

## - ప్రతి తెలుగువారికి గర్వకారణం - ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 31)**

తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకొని, తెలుగువారు గర్వించదగ్గ నటుడుగా పేరు తెచ్చుకున్న గొప్ప వ్యక్తి నటరత్న పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ అని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. నటరత్న నందమూరి బాలకృష్ణకి కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ బిరుదు ప్రకటించిన సందర్భంగా కందుకూరు పట్టణంలోని వెంకటనారాయణ బజార్ అన్నా క్యాంటీన్ వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు, నందమూరి అభిమానులు ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు హాజరై కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నందమూరి బాలకృష్ణ తెలుగు సినీ పరిశ్రమలో తనదైన ముద్ర వేసిన గొప్ప నటుడు. ఆయన సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారం ఇవ్వడం ప్రతి తెలుగు వ్యక్తికి గర్వకారణం. బాలకృష్ణ గారు కేవలం నటుడిగానే కాకుండా, తన తండ్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు గెలుపొందిన హిందూపురం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యే ఎన్నికైన బాలకృష్ణ రాజకీయాల్లో కూడా తన తండ్రికి తగ్గ తనయుడిగా వెలుగుందుతున్నారని కొనియాడారు. సేవే పరమావధిగా క్యాన్సర్ వచ్చే రోగులకు అత్యంత ఆధునిక వైద్యం అందించడానికి







బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా ఎన్నో సేవలు అందించడం జరుగుతోందని అన్నారు. వైవిధ్యమైన నటన ద్వారా ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసిన నందమూరి బాలకృష్ణ పద్మభూషణ్ పురస్కారానికి అన్ని విధాలుగా అర్హుడని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. నటరత్న నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ బిరుదు వచ్చిన సందర్భంగా రెండు రోజులపాటు అన్నా క్యాంటీన్లో భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు ఎన్టీఆర్ విగ్రహ కమిటీ కన్వీనర్ పిడికిటి వెంకటేశ్వర్లు. తొలుత ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని నందమూరి అభిమానులు గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండలపార్టీ అధ్యక్షులు నార్ని రోశయ్య, పిడికిటి వెంకటేశ్వర్లు, ముచ్చు శ్రీనివాసరావు, చిలకపాటి మధు, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర, షేక్ సలాం, చేకూరి వీరాస్వామి, కాకుమాని మాల్యాద్రి, మధిర మధు, షేక్ నజీర్, పలువురు పార్టీ నాయకులు, నందమూరి అభిమానులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.


# గుండంచర్లలో పశు ఆరోగ్య శిబిరం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 31)**

గుండంచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన పశు ఆరోగ్య శిబిరంలో పెద్దరావీడు మండల పశు వైద్య అధికారి బాలు నాయక్ మాట్లాడుతూ పశువుల ఆరోగ్య పరిరక్షణ పాల ఉత్పాదకతను పెంచడానికి, వ్యాధులను నియంత్రించడానికి ప్రభుత్వం ఉచితంగా గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఈ శిబిరాల ద్వారా పశు వైద్య చికిత్సలు, నట్టల నివారణ మందుల పంపిణీ, గర్భకోశ వ్యాధులకు చికిత్స, పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన వంటి సేవలు అందిస్తారని తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ పశువులకు ప్రభుత్వం ద్వారా వచ్చే క్యాంపులు వాక్సినేషన్ పశు ఆరోగ్య శిబిరాలు సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. అలాగే మన డాక్టర్ బాలు నాయక్‌కి ప్రకాశం జిల్లా ఉత్తమ పశు వైద్యులు అవార్డు రావటం గ్రామ నాయకులు సర్పంచ్, డాక్టర్‌ని ఘనంగా సన్మానించారు. గ్రామ నాయకలు క్రిష్ణరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, పశు వైద్య సహాయకులు ప్రసాద్, ఇస్మాయిల్, కిరణ్, అల్లా బాకష్, అమీర్ బాషా, వీరాంజనేయులు నాయక్, తులసిరామ్ నాయక్, రాజారావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు మనవడి వివాహ రిసెప్షన్‌లో ఎంపీ మాగుంట



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 31)**

మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు మనవడి వివాహం సందర్భంగా చెన్నైలోని కల్దాన్ సముద్ర ప్యాలెస్‌లో ఏర్పాటు చేసిన వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# మిరప, మామిడి తోటలను పరిశీలించిన ఉద్యాన శాఖ అధికారి డి సంధ్య



**(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, జనవరి 31)**

మండలంలోని పలు గ్రామాలల్లో మామిడి, మిరప, బత్తాయి,పంటలను పరిశీలించి రైతులకు పలు చూచనలు చేశారు. మిరప మొక్కలు ఎదుగుదల పెంచుటకు గాను, యూరియా 10-20 గ్రా పొటాషియం నైట్రేట్ 5 గ్రా స్థూల పోషకాల మిశ్రమం (19-19-19) 5 గ్రా ఒక లీటరు నీటికి కలిపి వారం రోజులకు ఒక్కసారి పిచికారి చేసి మొక్కకు కావలసిన పోషకాలు అందించాలి. అలాగే సూక్ష్మ పోషకాల మిశ్రమం 2.5 గ్రా1 లీటరు నీటికి కలిపి పిచికారి చేసినట్లైతే సూక్ష్మ పోషకాల లోపాలను సవరించవచ్చు. తద్వారా ధృడంగా, ఆరోగ్యవంతంగా పెరిగిన మొక్కలు రసం పీల్చు పురుగులు ద్వారా వ్యాప్తి చెందే వైరస్ తెగుళ్లను తట్టుకొనే శక్తిని కలిగి వుంటాయి. అలాగే మామిడిలో మసి మంగు మరియు బూడిద తెగులు గమనించడం జరిగింది నివారణకు కాపురాక్సీ క్లోరైడ్ 3జీ చెట్ల ఆకులు, కమ్మలు రెమ్మలు తడిచేటట్లు పిచికారి చేయాలి అలాగే బూడిద తెగులు నివారణకు ఎగ్జాక్ట్ వనజోల్ 1.5 మిల్లీలీటర్స్ లేదా డైనోకప్ ఒక మిల్లీలీటర్నిటీ కలిపి 15 నుండి 20 రోజులు మందులు మార్చి పిచికారి చేయాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ గ్రామ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.





# కలెక్టర్‌ను కలిసిన ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్

## రాష్ట్ర అధ్యక్షుడు, ఏపీజేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 31)**

ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు,ఏపీజేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు శుక్రవారం మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌ని కలిసి ప్రకాశం జిల్లాలో కొత్తగా ఎన్నికైన జిల్లా అసోసియేషన్ కార్యవర్గ సభ్యులను పరిచయం చేయడం జరిగింది. పలు రెవెన్యూ సమస్యల మీద చర్చించడం జరిగింది. అందుకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారం చేస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పిన్నిక మధుసూదనరావు, కార్యదర్శి ఆర్ వాసుదేవరావు, కోశాధికారి ఊతకోలు శ్రీనివాసరావు, కార్యవర్గసభ్యులు వైస్ ప్రెసిడెంట్లు ఎన్‌వి బి రాజేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి రామశర్మ, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వెంకటేశ్వరరెడ్డి, వై ప్రశాంత్ నాయుడు, కలెక్టరేట్ అధ్యక్షులు సాయి శ్రీనివాసరావు, ఒంగోలు డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు, దర్శి డివిజన్ అధ్యక్షులు శ్రావణ్ పాల్గొన్నారు.

# బీసీలకు అట్రాసిటీ యాక్టు ఏర్పాటు చేయాలి

## 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 31)**

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ లాంటి చట్టం ఎస్సీ ఎస్టీలకు ఏ విధంగా ఏర్పాటు చేసిన విధంగా బీసీలకు అట్రాసిటీ యాక్టును ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. యాభై శాతంగా ఉన్నటువంటి బీసీలు కులవృత్తులపై ఆధారపడి జీవిస్తూ ఓసీల ద్వారా ఎన్నో అవమానాలు పడుతున్నారని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఓసిలు ప్రవర్తిస్తున్నందున వెంటనే బీసీలకు అట్రాసిటీ చట్టాన్ని తీసుకురావాలని శ్రీనివాసులు డిమాండ్ చేశారు. నేడు గ్రామాలలో బీసీలపై హత్యలు దాడులు మానభంగాలు అధికమైపోయాయని వీటన్నిటికీ ఏకైక పరిష్కారం బీసీలకు అట్రాసిటీ చట్టాన్ని ఏర్పాటు చేయటమేనని శ్రీనివాసు తెలిపాడు. రానున్న రోజులలో అట్రాసిటీ చట్టం కొరకు దేశవ్యాప్తంగా బీసీలు ఉద్యమ బాట పట్టవలసి వస్తుందని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు అరకొర పదవులు ఇచ్చినంత మాత్రాన బీసీ కులాల వారికి ఒరిగినది ఏమీ లేదని శ్రీనివాసులు అన్నారు. ఎప్పుడైతే అట్రాసిటీ చట్టం వస్తుందో అప్పుడే బీసీలు ఆత్మగౌరవంగా జీవించగలరని, దీని కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో అట్రాసిటీ చట్టం తీసుకురావాలని ప్రభుత్వాలను శ్రీనివాసులు కోరారు.

# మానేపల్లి ఘటనలోని నిందితులను కఠినంగా శిక్షించాలి

**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జనవరి 31)**

మండలంలోని మానేపల్లి గ్రామంలో గత మూడు రోజుల క్రితం ఎస్సి మాదిగ కులానికి చెందిన కొండా అశోక్ పై అదే గ్రామంలోని అగ్ర కులానికి చెందిన కొందరు యువకులు విచక్షణ రహితంగా దాడి చేసి గాయపరిచిన విషయం పై శుక్రవారం పుల్లలచెరువు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్





చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బడిపాటి ఓబులు మాదిగ మట్లాడుతూ మాదిగ జాతిలో పుట్టిన వారు ఎవరు ఎవరికి హానిచేసేవారుకాదని అన్నారు. స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు దాటిన దళితులపై దాడులు తగ్గలేదని అన్నారు. మానేపల్లి ఘటనలో నిందితులపై కేసు నమోదు చేశారు కానీ ఇంతవరకు ఎందుకు అరెస్ట్ చేయలేదని అన్నారు.నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నిందితులను శిక్షించకపోతే ఈ విషయం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ దృష్టికి తీసుకుపోయి మాదిగలందరూ, దళిత సంఘాలు కలసి ఉద్యమం చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆరేవుల ఇస్సాకు మాదిగ, ప్రసాద్ మాదిగ, ఆంజనేయులు మాదిగ, మరియదాసు మాదిగ, ఎసోబు మాదిగ, నాగేష్ మాదిగ, కృపాదానం మాదిగ, బక్కయ్య మాదిగ, తదితర దళిత నాయకులు పాల్గొన్నారు.

# గద్దర్ పాటకు మరణం లేదు

## గద్దర్ జయంతి సందర్భంగా ఘన నివాళి

## నివాళులు అర్పించిన కళాకారులు, అభిమానులు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 31)**

ప్రజాయుద్ధ నౌక గద్దర్ పాటకు మరణం లేదని పలువురు అన్నారు.గద్దర్ సాహితీ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో గద్దర్ జయంతి సంస్మరణ నివాళి కార్యక్రమం ఒంగోలు అంబేద్కర్ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అయన అభిమానులు మాట్లాడుతూ గద్దర్ పాట ద్వారా సమాజంలోని దోపిడీ దౌర్జన్యలను ప్రశ్నించారని, తెలంగాణా ఉద్యమానికి గద్దర్ పాట ఊపిరి పోసిందాన్నారు. పొడుస్తున్న పొద్దుమీద తిరగబడ్డ గానమా పోరుతెలంగాణమా, ఊరుమనదిరా ఈవాడ మనదిరా అనే సంచలన గీతాలు నేటికీ ప్రజల గుండెల్లో నిలిచిపోయాయాన్నారు. అటువంటి ప్రజాగాయకుడు గద్దర్ మరణం ప్రజా సాంస్కృతిక రంగానికి తీరని లోటని అన్నారు. ఈకార్యక్రమంలో గద్దర్ సాహితీ సాంస్కృతిక సమాఖ్య కన్వీనర్ నూకతోటి శరత్ బాబు, అడ్వ కెట్ బాబురావు, వైస్సార్ సీపీ ఒంగోలు నియోజకవర్గ కల్చరల్ కోఆర్డినేటర్ యం.శాంతా రావు, యరజర్ల రమేష్, పయనం సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# పాఠశాలకు ప్రింటర్ బహూకరణ



(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 31)

కంభం మండలంలోని కందులాపురం ప్రాథమికోన్నత పాఠశాల 1990-91 బ్యాచ్ 7వ తరగతి పూర్వ విద్యార్థులు పాఠశాలకు 20వేల రూపాయలు విలువచేసే ప్రింటర్‌ను బహూకరించారు . ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల పాత్ర విశిష్టమైనదని, తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యమైనదని అన్నారు. పాఠశాలకు ఉపయుక్తమైన ప్రింటర్ బహూకరించిన పూర్వ విద్యార్థులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ ఎం రాజు పూర్వ విద్యార్థులను అభినందించారు.

# మంత్రి ఆనంను మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ శ్రేణులు



(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 31)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని శుక్రవారం నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం మరియు పర్యాటక క్షేత్రమైన భైరవకోనను సందర్శించి భైరవకోనను అభివృద్ధి చేయవలసిందిగా, భైరవకోనలో అసంపూర్తిగా నిలిచిపోయిన అభివృద్ధిని పున ప్రారంభించాలని, మంత్రి ఆనంను విజ్ఞప్తి చేశారు. ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు చంద్ర ఉమామహేశ్వరరావు, టిడిపి నాయకులు షేక్ హాజీ గౌస్, అష్రఫ్ రైస్ ట్రేడర్స్ అధినేత చిన హాజీ మలన్ మంత్రి ఆనం ను సత్కరించిన వారిలో ఉన్నారు.

# టిఎన్‌టీయుసి నాయకులు గుమ్మడిపూడి శ్రీనివాసాచారిని పరామర్శించిన చేజర్ల



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జనవరి 31)

టిఎన్‌టీయుసి నాయకులు, తెలుగునాడు గోల్డ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు గుమ్మడిపూడి శ్రీనివాసాచారి ఇటీవల అనారోగ్యానికి గురై, హాస్పటల్‌లో చికిత్స పొంది,నెల్లూరులోని తన నివాసంలో విశ్రాంతి తీసుకొనుచుండగా, వారిని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి శుక్రవారం పరామర్శించారు. వీరి వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు అప్పాజీ సుకుమార్, సురేంద్ర బాబు, రసూల్, తదితరులు ఉన్నారు.

# మంత్రి గొట్టిపాటి చొరవతో రూ.96 లక్షల నిధులు మంజూరు



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జనవరి 31)

విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవతో బల్లికురవ మండలం ఉప్పుమాగులూరు గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి రూ.96లక్షలు మంజూరు చేయటం జరిగింది. ఈ నిధులను దేవాదయశాఖ సీజీఎఫ్ ఫండ్ నుండి కేటాయిస్తూ ఈ మేరకు దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# పట్టణంలో తాగునీటి సమస్య లేకుండా చేస్తా

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 31)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని 5 వ వార్డ్ లో "మన ఊరు -మన ఎమ్మెల్యే" కార్యక్రమంలో పాల్గొని ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ 5వ వార్డులో త్రాగునీటి పైప్ లీకేజ్‌ల సమస్య అధికంగా ఉందని, గత ప్రభుత్వంలో పైపులైను వేసిన కాంట్రాక్టర్లు దీన్ని అసంపూర్ణంగా పూర్తి చేశారని , సిమెంట్ రోడ్ల కింద పైప్ లైన్లు ఉన్నాయని తద్వారా పైప్ లైన్ల లీకేజీల సమస్య ఉత్పన్నం అవుతుందని త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తామని అన్నారు. పట్టణం నడిబొట్టున ఉన్న ఈ ప్రాంతం వెనుకబడిన ఎస్సీలు ఓసీలు అధికంగా నివసిస్తున్నారని త్వరలోనే కాంట్రాక్టర్లను పిలిచి మాట్లాడి మంచినీటి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ఈ వార్డు పర్యటనలో మున్సిపల్ , తెలుగుదేశం నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ మల్లికార్జున, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు మాలపాటి వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షులు షేక్ మౌలాలి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.










# ప్రకాశం జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించాలి

## కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ప్రకాశం జిల్లా కలెక్టర్ కు వినతి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 31)

ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చడమే గాక, జిల్లా అభివృద్ధికి 10 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు కేంద్రఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్‌కి, ప్రకాశం జిల్లా కలెక్టరుకి, సిపిఐ (యం) ప్రకాశంజిల్లా కమిటి అర్జీ అందించారు. నెల్లూరు జిల్లాలోని కొంత భాగాన్ని, గుంటూరు, కర్నూలు జిల్లాలలోని కొంత భాగాలను కలిపి 1970లో ప్రకాశం జిల్లాను ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన జిల్లాలను పునర్ విభజన చేసిన సందర్భంలో కొన్ని మండలాలను నెల్లూరు, బాపట్ల జిల్లాలకు కలిపి, మిగిలి వున్న 38 మండలాలతో ప్రకాశం జిల్లాను ఏర్పాటు చేసింది. వెనుకబడిన ప్రాంతాలతో ఏర్పడిన జిల్లాకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తారని జిల్లా ప్రజలు ఆశించారు. కానీ 54 ఏండ్లు గడిచినా కరువు కాటకాలతో, నిత్యం వలసతో జిల్లా వెనుకబడివుంది. సగానికిపైగా గ్రామాలలో ఫ్లోరిన్ నీరు త్రాగుతూ, కనీసం రక్షిత మంచినీరు కూడా ప్రజలకు అందుబాటులో లేని స్థితిలో జిల్లా ప్రజలు వున్నారు.

**జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు**

**పరిశ్రమలు-ఉపాధి :** దొనకొండ పారిశ్రామిక కారిడార్, కనిగిరి నిమ్స్, వాన్పిక్‌లలో పరిశ్రమలు, సియస్ పురంలో సోలార్ విద్యుత్ ప్లాంట్లు, ప్రకటించిన ఫుడ్, ఆక్వా, వెజిటబుల్ ప్రాసెస్ యూనిట్లు, లెదర్ పార్కును ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలి, వలసలను నివారించాలి. కొత్తపట్నం హార్బర్ను నిర్మించాలి. రామాయపట్నం పోర్టుకు అనుబంధంగా సింగరాయకొండ మండలంలో పరిశ్రమలను ఏర్పాటు చేయాలి. ఒంగోలు డైరీని అమూల్ సంస్థకు అప్పగించకుండా యన్‌డిడిబి ద్వారా ప్రభుత్వమే నిర్వహించాలి. యర్రజర్ల కొండ భూముల్లో వున్న ఐరన్జర్ను విశాఖ ఉక్కు ప్యాక్టరీకి కేటాయించాలి. సంక్షోభంలో వున్న గ్రానైట్, పలకల పరిశ్రమలను ఆదుకోవడానికి అవసరమైన రాయితీలివ్వాలి, ఉపాధిని కాపాడాలి.

**ప్రజారవాణా :** నడికుడి -శ్రీకాళహస్తి రైల్వేలైన్ పనులు పూర్తిచేయాలి. మంజూరైన దొనకొండ- ఒంగోలు, గిద్దలూరు,-బాక్రారావు పేట రైల్వేలైన్ పనులు ప్రారంభించాలి. సింగరాయకొండ కనిగిరి, మార్కాపురం శ్రీశైలం కొత్తలైను మంజూరు చేయాలి. జిల్లాలో కోస్టల్ కారిడార్ ఏర్పాటుకు తోడ్పడాలి. ఒంగోలు, దొనకొండ ఎయిర్పోర్టులను నిర్మించాలి. ఆర్టిసి బస్సులేని గ్రామాలకు కనీసం రెండు ట్రిప్పులైనా నడపాలి. పాఠశాలకు వెళ్ళే విద్యార్థులు, కూలిపనులకు వెళ్ళే వ్యవసాయ కార్మికులకు అవసరమై చోట్ల ప్రత్యేక ట్రిప్పులు నడపాలి.

**సాగునీటి ప్రాజెక్టులు :** 5 నియోజకవర్గాల ప్రజలకు సాగు, త్రాగు నీరు అందించే వెలుగొండ ప్రాజెక్టు పనులను సత్వరమే పూర్తిచేసి 2025 వరద సీజన్ నాటికి నీరు అందించాలి. నిర్వాశితులకు పునరావాస ప్యాకేజి చెల్లించాలి. పి.సి.పల్లి, మర్రిపూడి మండలాలను ప్రాజెక్టుపరిధిలో చేర్చాలి. గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు రిపేరును పూర్తిచేయాలి. నిలిచిపోయిన సంఘమేశ్వరం రిజర్వాయర్ పనులు ప్రారంభించాలి. పాలేటిపల్లి ప్రాజెక్టు స్పిల్వే పూర్తి అయింది. పంట కాల్వలు నిర్మించాలి. ముసి పరివాహక ప్రాంతానికి 2 టియంసీల సాగర్ నీరు వదలాలి, జిల్లెలమూడి వద్ద పేరుకుపోయిన పిబి ఛానల్లోని ఇసుక మేట తొలగించాలి. గిద్దలూరు నియోజకవర్గంలోని గుండ్లమోటు, చీతిరాళ్ళ కత్తువ చెక్ డామ్లను పూర్తిచేయాలి. యర్రగొండపాలెం నియోజకవర్గంలోని కోటకట్ట చెరువు, వరికసెలపూడి ప్రాజెక్టును నిర్మించాలి. యర్రఓబనపల్లి, మొగలిగుండాల రిజర్వాయర్లను పూర్తిచేయాలి. జిల్లాలోని పాలేరు, గుండ్లకమ్మ, ముసి, సగిలేరు, మన్నేరు ద్వారా ప్రవహించే నీటిని సముద్రం పాలు కాకుండా లిఫ్ట్ ఇరిగేషన్లు, చెక్ డ్యాములు నిర్మించాలి. జిల్లాలోని చెరువులను, ఇతర నీటివనరులను అభివృద్ధి చేసి సాగు, త్రాగు నీరు అందించాలి. నాగార్జున సాగర్ నీటిని వాటా ప్రకారం జిల్లాకు విడుదల చేయాలి. రెండవ దశ నిర్మాణ పనులు చేపట్టాలి.

**త్రాగునీటి సమస్య :** ప్రతి కుటుంబానికి సరిపడా రక్షిత మంచినీరు అందించటానికి వీలుగా నీటిపథకాలను నిర్మించాలి, దర్శి కేంద్రంగా పశ్చిమ ప్రాంతానికి త్రాగునీరు అందిస్తున్న స్కీములను రిపేర్లు చేయించాలి. మంజూరైన ఒంగోలు, కనిగిరి, పొదిలి, చీమకుర్తి, గిద్దలూరు, దర్శి మంచినీటి పథకాలను పూర్తిచేయాలి. జలజీవన్ మిషన్ క్రింద మంజూరైన భారీ మంచినీటి స్కీముల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలి. ప్రజలను నీటివ్యాపారం భారం నుండి కాపాడాలి. 729 గ్రామాల్లో వున్న ఫ్లోరైడ్ నివారణకు చర్యలు తీసుకోవాలి.

**వైద్యం :** మార్కాపురం మెడికల్ కాలేజిని ప్రభుత్వ రంగంలోనే వుంచాలి. నిలిచిపోయిన నిర్మాణ పనులు వేగవంతం చేసి 2025-26 విద్యా సం?రానికి తరగతులు ప్రారంభించాలి. దోర్నాల గిరిజన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని వెంటనే నిర్మించాలి.. జిల్లాలో వున్న వివిధ రకాల ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, మందుల సరఫరా, మౌళిక సదుపాయాలు మెరుగుపరచాలి. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి. ఒంగోలులో ఇ.ఎస్.ఐ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి. ఒంగోలు, మార్కాపురం, కనిగిరిలో వున్న డయాలసిస్ సెంటర్లలో ప్రత్యేక వైద్యుడ్ని నియమించాలి. డయాలసిస్ యూనిట్లు పెంచాలి. రోగులకు తిరుగు ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేయాలి.

**విద్య :** ఆంధ్రకేసరి ప్రకాశం యూనివర్శిటీని అన్ని కోర్సులతో తరగతులు, హాస్టల్స్ ను ప్రారంభించాలి. ప్రభుత్వ విద్యాలయాలు, సంక్షేమ హాస్టల్లో మౌళిక వసతులు మెరుగుపర్చాలి. ట్రిపుల్ ఐ.టి కాలేజీకి సొంత భవనాలు నిర్మించాలి. జిల్లాలో జెయన్టియుకి అనుభంధంగా ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజిని ఏర్పాటు చేయాలి. నూతనంగా ఏర్పాటు చేసిన కనిగిరి డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ ఐటిఐ, పాలిటెక్నిక్, నవోదయ, కేంద్రీయ విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలి. జిల్లా విద్యార్థుల అవసరాలకు సరిపడా బిఇడి, పాలిటెక్స్, ఐటిఐలను ప్రభుత్వరంగంలో ఏర్పాటుచేయాలి. చీమకుర్తిలో మైనింగ్ యూనివర్శిటి ఏర్పాటు చేయాలి. కలెక్టర్‌కి అర్జీ ఇచ్చిన వారిలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జీవీ కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసులు ఉన్నారు.